ప్రజాశక్తి

గురువారం 21 ఆగస్టు 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

డిఎస్సీ అభ్యర్థుల్లో ఉత్కంఠ

సర్టిఫికెట్ల పరిశీలనకు అధికారుల ఏర్పాట్లు - మెరిట్ జాబితా ఇచ్చి పరిశీలించాలంటున్న అభ్యర్థులు

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ చివరి దశకు వచ్చింది. జూన్ 6 నుండి జులై 6న పరీక్షల నిర్వహించారు. ఆ తర్వాత కీ విడుదల, అభ్యంతరాల స్వీకరణ, తప్పులను సరిచేయటం, అభ్యర్థుల వారీగా మార్కులు విడుదల చేయటానికి 40 రోజులకుపైగా సమయం పట్టింది. మెరిట్ జాబితా, కటాఫ్ మార్కులు ప్రకటించాల్సి ఉంది. అనంతరం ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన చేస్తారు. మెరిట్ జాబితా ఈరోజో..రేపో వస్తుందని అభ్యర్థులు ఎదరు చూస్తున్నారు. ప్రభుత్వం నుండి స్పష్టమైన ప్రకటన రాలేదు. కాగా గత రెండ్రోజులుగా ఆశావహుల్లో ఆందోళన నెలకొన్నది. ముందుగా మెరిట్ జాబితా కాకుండా సర్టిఫికెట్ల పరిశీలన చేపడతారనే చర్చ పెద్దఎత్తున నడుస్తుంది. సాధారణంగా ముందు మెరిట్ జాబితా, సామాజిక తరగతుల వారీగా కటాఫ్ మార్కులను ప్రకటించటం ఆనవాయితీగా వస్తుంది. దీంతో ఎవరు అర్హుల్లో ఒక స్పష్టత వస్తుంది. అయితే ఈసారి మెరిట్

జాబితా ఇవ్వకుండా సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు అభ్యర్థుల జాబితా తయారు చేసి, ముందు వెరిఫికేషన్ పూర్తి చేస్తారని, తర్వాతే మెరిట్ జాబితా ప్రకటిస్తారనే చర్చ సాగుతుంది. సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు ఎంపికైన వారికి వ్యక్తిగతంగా సంక్షిప్త సందేశాలు వెళతాయని సామాజిక మాధ్యమాల్లో చర్చ జరుగుతుంది. దీంతో అభ్యర్థుల్లో ఆందోళన నెలకొన్నది. మెరిట్ జాబితా లేకుండా సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించాలనే ఆలోచనపై అభ్యంతరం వ్యక్తమవుతోంది. ఈ విధానంలో పారదర్శకత కొరవడుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. అయితే ప్రభుత్వం నుండి దీనిపై అధికారిక ప్రకటన రాలేదు. కాగా తదుపరి ప్రక్రియ ఏమిటి? మెరిట్ లిస్టులో ఉంటామా..? లేదా..? ఉద్యోగం వస్తుందా.. ? లేదా..? అని ఆశావహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ముఖ్యంగా బోర్డర్ మార్కులు సాధించిన వారు మెరిట్ జాబితా కోసం ఊపిరి బిగబట్టి రోజులు గడుపుతున్నారు. ఈ క్రమంలో రెండ్రోజులుగా జరుగుతున్న చర్చపై అభ్యర్థుల్లో ఆందోళన

▶ 2లో

సిద్ధంగా ఉన్నాం : డిఇఒ

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్టిఫికెట్ల పరిశీలనకు సిద్ధంగా ఉన్నాము. అధికారులు, సిబ్బంది నియామకం పూర్తి చేశాము. సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు అనువైన ప్రాంగణాన్ని కూడా ఎంపిక చేశాము. వేగంగా, పారదర్శకంగా, అభ్యర్థులకు ఎలాంటి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవటానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నాము.

మృతురాలి కుటుంబీకులతో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి

కాల్‌మనీ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి - హోం మంత్రి స్పందించాలని డిమాండ్

ప్రజాశక్తి - తాడేపల్లి

పేదల అవసరాలు ఆసరా చేసుకొని అధిక వడ్డీలు వసూలు చేస్తున్న కాల్‌మనీ నిర్వాహకులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి డిమాండ్ చేశారు. కాల్‌మనీ వేధింపులు భరించలేక ఇటీవల నులకపేటలో ఆత్మహత్య చేసుకున్న కృష్ణప్రియ కుటుంబాన్ని ప్రజాసంఘాల నాయకులతో కలిసి రమాదేవి బుధవారం పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల ముఖ్యంగా మహిళలు లక్ష్యంగా కాల్‌మనీ వ్యాపారం విచ్చలవిడిగా నడుస్తోందని, రూ.50 వేలు తీసుకుంటే రోజుకు రూ.500 చెల్లించాల్సి వస్తోందని, కొన్నిచోట్ల రూ.వెయ్యికూడా వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వివరించారు. రూ.వేలు తీసుకుని రూ.లక్షలు చెల్లించినా కాల్‌మనీ నిర్వాహకులు వేధింపులు తప్పడం లేదని మండిపడ్డారు. నులకపేటలో కృష్ణప్రియ ఆత్మహత్య ఈ కోవలోనిదేనని,

▶ 2లో

సంచలన కేసులో యావజ్జీవం

మైనర్ బాలిక హత్య చేసిన వ్యక్తికి శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్, చేబ్రోలు

చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెం గ్రామంలో గతేడాది జులై 15న బాలికను కిడ్నాప్, హత్య చేసిన కేసులో దోషికి జీవిత ఖైదు విధిస్తూ గుంటూరు నాల్గో అదనపు జిల్లా న్యాయమూర్తి ఆర్.శరత్‌బాబు బుధవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. కొత్తరెడ్డిపాలెంలో నివశిస్తున్న నరమామిడి నాగరాజు వివాహేతర సంబంధం కొనసాగించేందుకు మహిళ అంగీకరించకపోవడంతో కక్ష పెట్టుకుని ఆమె కుమార్తెను పాఠశాలకు వెళ్తుండగా కిడ్నాప్ చేశాడు. బాలికను అతని ఇంటికి తీసుకువెళ్లి హత్య చేశాడు. బాలిక తండ్రి పెరుపోగు దావీదు ఫిర్యాదు మేరకు చేబ్రోలు పోలీసులు కేసు దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. నాగరాజుపై నేరం రుజువు కావడంతో యావజ్జీవ ఖైదు, రూ.1100 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. గతంలో ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లిలో నివశించే నాగరాజు ఉపాధి నిమిత్తం కొత్తరెడ్డిపాలెం వచ్చి ఈ నేరానికి పాల్పడ్డాడు. నిందితుడు మృతురాలి తల్లితో వివాహేతర సంబంధం పెట్టుకొని, ఆ సంబంధం బెడిసికొట్టిన తర్వాత ప్రతీకార భావంతో బాలికను తన ఇంటికి తీసుకువెళ్లి గొంతు నులిమి హత్య చేసినట్టు ప్రాసిక్యూషన్ ఆధారాలతో నిరూపించింది. స్పెషల్ పిపి ఎస్‌కె ముబీనా బేగ్ వాదనలు వినిపించారు. తెనాలి డిఎస్‌పి జనార్ధనరావు పర్యవేక్షణలో దర్యాప్తు చేశారు. కోర్టులో సాక్షులను కోర్టులో కానిస్టేబుల్ నిర్మల జ్యోతి ప్రవేశపెట్టారు.

కూలీలతో కలిపి పల్నాడు కలెక్టర్ వరినాట్లు

- పొగాకు సాగు చేయొద్దని రైతులకు సూచన
- ఎవరైనా ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పల్నాడు జిల్లా వ్యాప్తంగా వరినాట్లు సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో రైతుల పక్కన నిలబడి వారితో కలిసి పొలంలో దిగారు పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు. కూలీలతో కలిసి కలెక్టర్ కూడా నాటు వేశారు. ఇటీవల వానలకు దెబ్బతిన్న పొలాలను పరిశీలించేందుకు మండలంలోని వీరాపురం గ్రామాన్ని కలెక్టర్ బుధవారం పరిశీలించారు. అప్పటికే వరినాట్లు వేస్తున్న వారి వద్దకు వెళ్లి మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కొద్దిసేపటికి కలెక్టర్ కూడా నాటు వేయడానికి పూనుకోవడంతో అక్కడున్న అందరూ ఆశ్చర్యానికి

▶ 2లో

పంచాయతీలో రూ.17.50 లక్షలు స్వాహా

- పనులు చేయకుండా, చేసినా అధిక కొటేషన్లతో కొట్టేసిన వైనం
- గ్రామస్తుల ఫిర్యాదులో విచారణకు సిద్ధమవుతున్న అధికారులు

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని విఠంరాజుపల్లి గ్రామపంచాయతీలో రూ.17.50 లక్షల గోల్‌మాల్ జరిగినట్లు ఇఒపిఆర్‌డి జి.సుందర్‌రెడ్డికి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. 2024-25 సాధారణ నిధులను పంచాయతీ సెక్రటరీ, సర్పంచ్, పంచాయతీ పెత్తనం చేసే వ్యక్తి కలసి స్వాహా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వీధిలైట్లు, కాల్వలో పూడికతీత, బ్లీచింగ్, పారిశుధ్య పనులకు సంబంధించి ఒక్కొక్క పని రెండు మూడు సార్లు నిధులు, జీతభత్యాలు మూడుసార్లు నగదు ఇచ్చినట్లు రికార్డుల్లో నమోదు కాజేశారని తెలిపారు. తాగునీటి సమస్య, వీధిలైట్లు, డ్రెయినేజీ, ఇతర మౌలిక వసతుల సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నా వాటిని పట్టించుకోలేదని, సర్పంచ్ పి.సుమలత కాగా పెత్తనం మొత్తం ఉపసర్పంచ్ తాలూకు వ్యక్తి చేస్తున్నాడని తెలిపారు. రూ.వంద వస్తువును రూ.వెయ్యిగా

▶ 2లో

వినూత్న ఆలోచనతో కొత్త ఆవిష్కరణలు

మానవ వనరులు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ - 2 లో

చెక్ డ్యాములతో ముంపునకు చెక్ పెట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కొండవీడు దగ్గర నుండి వస్తున్న వర్షపు నీటిని మేడికొండూరు, ఫిరంగిపురం మండలాల పరిధిలో చెక్ డ్యాములు నిర్మించి నిల్వ చేస్తే గుంటూరు నగరంతో పాటు పరిసర గ్రామాలకు తాగు, సాగు నీరుగా ఉపయోగపడుతుందని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ అన్నారు. వర్షాలతో ముంపుబారిన మండలంలోని పలు ప్రాంతాల్లో పొలాలను సిపిఎం నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నేతాజి మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రతి ఏటా వర్షాకాలంలో కొండవీటి వాగు ముంపు వల్ల పంటలు

నీరుకొండ వద్ద కొండవీటి వాగు ప్రవాహాన్ని పరిశీలిస్తున్న నాయకులు

దెబ్బతింటున్నాయని, కాల్వల్లో తూటుకాడను ముందుగానే తొలగిస్తే ఈ పరిస్థితులు వచ్చేవి కావని అన్నారు. కాల్వలో టన్నులకొద్దీ తూటుకాడ, బైపాస్ రోడ్డు సందర్భంగా వేసిన మట్టి కుప్పలు తొలగించకపోవడం తదితర కారణాలతో వరద ప్రభావం ఎక్కువైందని

▶ 2లో

కృష్ణమ్మ ఉగ్రరూపం

సాగర్ 26 గేట్ల ద్వారా నీటి విడుదల - మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్, తాడేపల్లి

కృష్ణానది మరోసారి ఉగ్రరూపం దాల్చడంతో కృష్ణానది తీరప్రాంత ప్రజలకు నాగార్జున సాగర్ డ్యామ్ అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. భారీగా పెరుగుతున్న వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షిస్తున్నారు. బుధవారం సాయంత్రానికి 20 గేట్లను 13 అడుగులు, 6 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 4,28,834 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల, సుంకేసుల, హంద్రీ ప్రాజెక్టుల ద్వారా భారీ వరద నీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతుండటంతో శ్రీశైలం జలాశయం 10 గేట్లను 18 అడుగుల మేర ఎత్తి 4,20,370 క్యూసెక్కులను, విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 65507 క్యూసెక్కులు, మొత్తం 4,85,872

▶ 2లో

డిఎస్సీ అభ్యర్థుల్లో ఉత్కంఠ

(మొదటి పేజీ తరువాయి)

తొలగించేందుకు ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. గుంటూరు జిల్లాలో ఎస్జీటి, స్కూల్ అసిస్టెంట్, పిజిటి పోస్టులు అన్ని మేనేజ్‌మెంట్లలో కలిపి 1143 పోస్టులు భర్తీ చేస్తుండగా, దాదాపు 25 వేల మంది అభ్యర్థులు పరీక్షలు రాశారు.

సర్టిఫికెట్ల పరిశీలనకు 20 బృందాలు

సర్టిఫికెట్ల పరిశీలనకు పాఠశాల విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా ఎంపిక చేసిన ఎంఇఒలకు సర్టిఫికెట్ల పరిశీలనపై బుధవారం విజయవాడలో శిక్షణ నిర్వహించారు. 1:1 రేషియోలో ఒక పోస్టుకు ఒక అభ్యర్థి ప్రాతిపదికన సర్టిఫికెట్ల పరిశీలన చేపడతారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో సర్టిఫికెట్ల పరిశీలనకు 20 బృందాలను ఎంపిక చేశారు. ప్రతి బృందంలో ఇద్దరు ఎంఇఒలు ఉంటారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఇతర సాంకేతిక సిబ్బందిని కూడా నియమించారు. ఒక అభ్యర్థి ఎన్ని పోస్టులకు అర్హత సాధించినా ఒకేరోజు అయా సర్టిఫికెట్ల వెరిఫికేషన్ మొత్తం వేగంగా పూర్తయ్యే విధంగా, ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసే విధంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గుంటూరు నగరంలోని ఏసీ కాలేజి ప్రాంగణంలో సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టనున్నట్లు తెలిసింది.

కాల్‌మనీ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

రూ.50 వేలు తీసుకుని రూ.12 లక్షలు చెల్లించినా ఇంకా రూ.7.5 లక్షలు చెల్లించాలనే వేధింపులతో ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. డబ్బులివ్వకుంటే చంపుతామనే స్థాయికి కాల్‌మనీ వ్యాపారులు వెళ్లారంటే వారి వెనక ఏ రాజకీయ శక్తి ఉందో వెలికి తీయాలని అన్నారు. ఈ కేసులో నిందితులు త్వరగా కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై హోం మంత్రి స్పందించాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుంటే మహిళలు అప్పుల ఊబిలో ఎలా కూరుకుపోతున్నారని ప్రశ్నించారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఎక్కడున్నారని నిలదీశారు. మైక్రో ఫైనాన్స్ సంస్థలతోపాటు కాల్‌మనీ నిర్వాహకులపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పరామర్శించిన వారిలో ఐద్వా నాయకులు ఎన్.తులసమ్మ, వి.రమణ, సిఐటియు నాయకులు వి.దుర్గారావు ఉన్నారు.

కూలీలతో కలిపి పల్నాడు కలెక్టర్ వరినాట్లు

(మొదటి పేజీ తరువాయి)

గురయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు బాగా పడ్డాయని, సాగర్ డ్యామ్ నిండంతోపాటు భూగర్భ జలం కూడా 10-12 మీటర్ల అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. జిల్లాలోని 1.55 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందన్నారు. ప్రభుత్వం మాట వినకుండా గతంలో ఈ ప్రాంతంలో పొగాకు వైసిన రైతులు దిగుబడి వచ్చినా కొన్ని సమస్యల వల్ల నష్టపోయారని, ఈ ఏడాది ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని సూచించారు. ఎప్పుడూ ఒకే రకమైన పంటలు వేయకుండా ఉద్యాన పంటలు వేస్తే ఆదాయం వస్తుందని, మార్కెట్ పరిస్థితులను తెలుసుకునే మిర్చిని సాగు చేయాలని సూచించారు. రైతులంతా ఈకెవైసి, పంట నమోదు చేయించుకోవాలని చెప్పారు. రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు రెండింతలు అధికంగానే అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని చెప్పారు. కార్యక్రమంలో గురజాల ఆర్డీవో మురళీ, తహశీల్దార్ మధుబాబు, ఎడిఎ శ్రీకృష్ణదేవరాయలు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తురకా వీరాస్వామి పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా రైతులు పొగాకు సాగుచేయొద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో గతేడాది 3124 మంది రైతులు 10,954 ఎకరాల్లో బ్లాక్ బర్లీ పొగాకును సాగు చేయగా 1,21,010 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని, అయితే వ్యాపారులు పూర్తి స్థాయిలో కొనకపోవడతో మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనాల్సి వచ్చిందని పేర్కొన్నారు. దీనిపై రైతులకు అధికారులు అవగాహన కల్పించాలని ఏ రకమైన పొగాకూ సాగు చేయకుండా చూడాలన్నారు. కంపెనీల బాండ్లు తెచ్చుకోవద్దని, మధ్యవర్తులు ఎవరైనా పొగాకు సాగుకు రైతులను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వినూత్న ఆలోచనతో కొత్త ఆవిష్కరణలు

మానవ వనరులు, ఐటి శాఖ మంత్రి లోకేష్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విద్యార్థులు వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలపై ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరి సమీపంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవంలో బుధవారం మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇన్నోవేషన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా ఎపిని తీర్చిదిద్దేందుకు దిగ్గజ పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలతో కలిసి పనిచేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఏదైనా సాధించాలంటే పట్టుదల, నిబద్ధత, ఓర్పు ఉండాలని, అప్పుడే మనం అద్భుతమైన ఫలితాలను సాధించగలమని అన్నారు. 14 నెలల కూటమి పాలనలో స్నేహపూర్వక పారిశ్రామిక విధానాలను అమలు చేస్తూ పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించగలిగామని చెప్పారు. ఎపి పెట్టుబడుల టాస్క్ ఫోర్స్ కమిటీ ఛైర్మన్‌గా అంగీకరించి, తమను ముందుకు నడిపిస్తున్న టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌కు లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణలు అంటే కేవలం ఐటి ఆధారిత సాంకేతికలు మాత్రమే కాదని, గ్రామాల నుంచి గ్లోబల్ స్థాయి వరకు అన్నిరంగాల్లో ఆవిష్కరణలు జరగాలని అన్నారు. యువత వినూత్న ఆలోచనలతో ఆవిష్కరణలు చేస్తే యావత్ ప్రపంచం మీరు తయారుచేసే ఉత్పత్తులను ఆదరిస్తుందని, ఆరోగ్య సంరక్షణ, బయో డిగ్రేడబుల్ వంటి రంగాల్లో ఔత్సాహికులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు. భారతదేశ ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ తయారవుతుందని తాను హామీనిస్తున్నానన్నారు. కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, టిజి భరత్, భారత్ ఫోర్జ్ ఛైర్మన్ బాబా కళ్యాణి, అమర్ రాజా గ్రూప్ ఛైర్మన్ గల్లా జయదేవ్, ఎపి పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఐటి శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ తేజ పాల్గొన్నారు.

చెక్ డ్యాములతో ముంపునకు చెక్ పెట్టాలి : సిపిఎం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. దిగువకు వచ్చే వర్షపు నీటిని రాజధాని మాస్టర్ ప్లాన్‌లో ఉన్న స్టోరేజ్ ట్యాంకులు సత్వరమే పూర్తి చేయడం ద్వారా రాజధాని పనులు నిరాటంకంగా కొనసాగించేందుకు అవకాశం ఉండేదని చెప్పారు. వర్షపు నీటిని తొలగించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, నాయకులు ఎం.భాగ్యరాజు, జి.నాగేశ్వరరావు, కె.వీరయ్య పాల్గొన్నారు.

ప్రజల దగ్గరకు ఎప్పుడు వస్తారు ?

ప్రజాశక్తి- తాడేపల్లి

మంత్రి లోకేష్ ఢిల్లీలో ఎనిమిది గంటల్లో కేంద్ర మంత్రులను కలిశామని సోషల్ మీడియాలో ప్రకటించడంపై సిపిఎం జిల్లా కార్యదర్శి నేతాజి స్పందించారు. తాడేపల్లికిలోని అమరారెడ్డి భవన్‌లో పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లుతో కలిసి నేతాజి విలేకర్లతో మాట్లాడారు. కూటమి పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా నియోజకవర్గంలో ఎందుకు పర్యటించలేదో మంత్రి సమాధానం చెప్పాలని కోరారు. ఎన్నికల హామీలను ఎంతవరకు అమలు జరిపారో పున:పరిశీలన చేసుకోవాలని సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి డిపిఆర్ సిద్ధమైందా? అయితే పనులు ఎప్పుడు మొదలు పెడతారని అడిగారు. తాడేపల్లి పట్టణంలో డ్రెయినేజీ సమస్యలను సత్వరం పరిష్కరించాలన్నారు. ఇళ్లులేని పట్టణ పేదలకు 3 సెంట్ల స్థలం ఏమైందని ప్రశ్నించారు. టిడ్కో ఇళ్లల్లో సదుపాయాలు సరిగా లేవని, తాగునీరూ అందడం లేదని, స్లాబ్‌లు కారుతున్నాయని అన్నారు. గత పుష్కరాలు సందర్భంగా ఇళ్లు తొలగించిన పేదలకు రెండు సెంట్లు స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని నేతాజి డిమాండ్ చేశారు.

కృష్ణమ్మ ఉగ్రరూపం

(మొదటి పేజీ తరువాయి)

క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ జలాశయానికి విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 593.70 అడుగులవద్ద నీరు నిల్వవుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 293.6854 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 32,805 క్యూసెక్కులను, కుడికాల్వ ద్వారా 8023 క్యూసెక్కులను, ఎడమ కాల్వ ద్వారా 6022 క్యూసెక్కులను, ఎస్ఎల్‌బిసి ద్వారా 2400 క్యూసెక్కులను, లోలెవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కులను, మొత్తంగా 4,78,384 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్ నుండి దిగువకు విడుదల చేస్తున్నారు.

టైల్ పాండ్ 19 గేట్ల నుండి పులిచింతలకు..

రెంటచింతల మండలంలోని సత్రశాలలోని నాగార్జునసాగర్ టైల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు చెందిన 22 గేట్లలో 10 గేట్లను ఐదు మీటర్లు, 9 గేట్లను నాలుగు మీటర్ల మేర ఎత్తి దిగువనున్న పులిచింతలకు 4,51,863 క్యూసెక్కుల వరదనీటిని విడుదల చేస్తున్నట్లు ఎస్ఇ కె.వెంకటరమణ తెలిపారు. బుధవారం సాయంత్రం 6 గంటల వరకు నాగార్జునసాగర్ నుంచి 4,47,664 నీరు వస్తోందన్నారు. రిజర్వాయర్లో 74.02 (పూర్తిస్థాయి 75.50) మీటర్ల మేరనీరు ఉండగా ఈ నీరు 6.0957 (పూర్తిస్థాయి 7.080 టీఎంసీలు) సమానం. విద్యుత్ ఉత్పత్తి పూర్తిగా నిలిపివేశామని, ఈ నెల రోజుల్లో 23.2856 ఎంయూల (మిలియన్ యూనిట్ల) విద్యుత్తును ఉత్పత్తి చేశామని తెలిపారు.

సముద్రంలోకి 4.74 లక్షల క్యూసెక్కులు

ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణా నదికి వరద ఉధృతి కొనసాగుతోంది. బ్యారేజీ వద్ద ప్రస్తుత నీటిమట్టం 13.3 అడుగులు ఉంది. భవాని ఐలాండ్‌ను వరద నీరు చుట్టుముట్టడంతో బోటింగ్ నిలిపివేశారు. 4 లక్షల 68 వేల 720 క్యూసెక్కుల నీరు బ్యారేజ్ వద్దకు చేరుతుండగా 4 నాలుగు లక్షల 74 వేల 190 క్యూసెక్కులను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. మెయిన్ కెనాల్ 4454, పశ్చిమ కెనాల్‌కు 1016 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెగా క్రెడిట్ ఔట్ రీచ్ క్యాంప్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

కడప రీజియన్ ఆధ్వర్యంలో కండ్ల కుంట బ్యాంక్ ఆధ్వర్యంలో వ్యవసాయ మెగా క్రెడిట్ ఔట్ రీచ్ క్యాంప్ బుధవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కడప రీజియన్ హెడ్ ఇ.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులకు సేవలను అందించడంలో ముందు ఉంటుందని అన్నారు. జననీ సురక్ష క్యాంప్ లో ఖాతాదారుల వద్ద నుండి మంచి స్పందన లభించిందని అన్నారు. క్రెడిట్ కాంపెయిన్ సందర్భంగా ఎస్.హెచ్.జీ., గ్రూపులు, సి కె సి సి రుణ గ్రహీతలకు రుణాలు మంజూరుచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ హెడ్. అశోక్ కుమార్., చీఫ్ మేనేజర్ బి.కె.ప్రసాద్ పాల్గొన్నారు.

మునిగిన పైర్లకు పరిహారం : దూళిపాళ్ల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అధిక వర్షాల వల్ల జిల్లాలో పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో అధికారులు అంచనాలు వేస్తున్నారని పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్‌తో కలిసి బుధవారం టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పైర్లు నష్టపోయిన వారికి సాయం అందించే విషయంలో ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందన్నారు. తాను వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో చర్చించానని తెలిపారు. రాజధాని ప్రాంతంలోని కొండవీటి వాగును పొన్నూరుకు మళ్లించారన్న అంబటి మురళీ వ్యాఖ్యలను ఖండించారు. అంబటి సోదరులవి అబద్ధాలని విమర్శించారు. నంబూరులో మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య వేసిన వెంచరు వల్ల గ్రామంలో పొలాలు మునిగాయన్నారు.

పంచాయతీలో రూ.17.50 లక్షలు స్వాహా

(మొదటి పేజీ తరువాయి)

రికార్డుల్లో నమోదు చేశారని, దొంగ బిల్లులతో నిధులను నేరుగా కొటేషన్, బిల్లులు పేరుపై ఉన్న ఏజెన్సీలకు నగదు జమ చేయించి వారి వద్ద నుండి పర్సంటేజీలు తీసుకున్నారని ఆరోపించారు. వీధిలైట్లు, బ్లీచింగ్, కాల్వల పూడికతీత, పారిశుధ్య పనులు రూ.4 లక్షలైనా కాదని, పనులు చేయకుండానే చేసినట్లు పంచాయతీ రికార్డుల్లో రాసి రూ.17.50 లక్షలు స్వాహా చేయడంపై సమగ్ర విచారణతో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

రెండు రోజుల్లో విచారణ : ఇఒపిఆర్‌డి

నిధులు దుర్వినియోగంపై ఫిర్యాదు నేపథ్యంలో రెండ్రోజుల్లో విచారణ చేపట్టనున్నట్లు ఇఒపిఆర్‌డి జి.సుందర్‌రెడ్డి తెలిపారు. పంచాయతీ రికార్డులను, బిల్లులను పరిశీలిస్తామన్నారు. అనంతరం నివేదికను డిపిఒ, డిఎల్‌పిఒకు అందించి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పోలీసులు అక్రమ కేసు పెట్టారని

హైకోర్టును ఆశ్రయించిన వైసిపి అభిమాని

ప్రజాశక్తి - అమరావతి : మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బొమ్మను వాట్సాప్ డీపీగా పెట్టుకోవడంతో తనపై పోలీసులు అక్రమ కేసు పెట్టారంటూ వైసీపీ అభిమాని అయిన ఒక యువకుడు హైకోర్టును ఆశ్రయించాడు. పోలీస్ స్టేషన్‌లో ఆక్రమంగా నిర్బంధించారని, వెల్దుర్తి ఎస్ఐ షమందర్ వలీ, ట్రైనీ ఎస్ఐ రాంబాబు గౌడ్, కానిస్టేబుల్ వెంకట నాయక్ కలిసి తన కాలు విరిగేలా కొట్టారంటూ ఆరోపించారు. పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, కండ్లకుంట గ్రామానికి చెందిన పోనుగంటి నాగిరెడ్డి ఈ పిటిషన్ వేశారు. పోలీసుల దాష్టీకాలపై డీజీపీ, జిల్లా ఎస్పీలకు వినతిపత్రం ఇచ్చినప్పటికీ ఫలితం లేదన్నారు. వినతిపత్రంపై వారిద్దరూ చర్యలు తీసుకునేలా ఉత్తర్వులు ఇవ్వాలని, బాధ్యులైన పోలీసులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన లంచ్‌మోషన్ పిటిషన్‌ను హైకోర్టు బుధవారం విచారించింది. ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు వెల్దుర్తి పోలీస్ స్టేషన్లోని సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని ఆదేశించింది. పిటిషనర్ వినతి పత్రాన్ని పరిగణనలోకి తీసుకుని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించింది. కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్రానికి నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పిటిషనర్‌ను పోలీసులు చిత్రహింసలకు గురిచేశారని న్యాయవాది ఎస్ రామలక్ష్మణరెడ్డి వాదించారు. కర్రలు, బెల్టుతో చావగొట్టారని చెప్పారు కాళ్లు, చేతులు మెలిబెట్టి కొట్టారన్నారు. హైకోర్టులో వ్యాజ్యం వేశాక పిటిషనర్ నాగిరెడ్డి తల్లిదండ్రులను కూడా పోలీసులు బెదిరించారని చెప్పారు.. దీనిపై ప్రభుత్వ న్యాయవాది ఎ. జయంతి ప్రతివాదన చేస్తూ వివరాలను కోర్టుకు అందజేస్తామని, గడువు కావాలని కోరారు. పిటిషనర్ ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. బైక్‌పై నుంచి పడి కాలు విరగొట్టుకున్నారని చెప్పారు. విచారణను రెండు వారాలకు వాయిదా పడింది.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు : అభివృద్ధి పనులు నిర్దేశిత గడువు మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ జరిగేలా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం కమిషనర్ ఉద్యోగనగర్, విజయపురి కాలనీ, విద్యానగర్, నవభారత్ నగర్‌లో పర్యటించారు. పొన్నూరు రోడ్‌లో డ్రైన్, రోడ్ ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలన్నారు. లేకుంటే జరిగే నష్టానికి వారే భాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు.

విద్యుత్ తీగ తగిలి గేదె మృతి

ప్రజాశక్తి - తుళ్లూరు

మృతి చెందిన గేదె

కరెంట్ తీగ తగిలి గేదె మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలోని దొండపాడులో జరిగింది. స్థానిక దళితవాడలోని బెజ్జం భాస్కరరావుకు చెందిన ఎనిమిది నెలల చూడి గేదె స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపంలో తెగిపడిన కరెంటు తీగతగిలి మత్యువాత పడింది. గేదె విలువ రూ. లక్ష నుంచి లక్షా 20వేల వరకు ఉంటుందని తెలిపారు.

మృతి చెందిన ఆవుల వెంకటేశ్వర్లు

పలుచోట్ల రోడ్డు ప్రమాదాలు..

యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి - వెల్దుర్తి

ద్విచక్ర వాహనం నడుపుతూ ఓ ప్రైవేట్ పాఠశాల బస్సును ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మండాది గ్రామ కానువాగు బ్రిడ్జి వద్ద బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రచ్చ మల్లపాడు గ్రామానికి చెందిన ఆవుల వెంకటేశ్వర్లు (28) పనులపై మాచర్ల పట్టణానికి ద్విచక్ర వాహనంలో బయలుదేరాడు. మండాది కానుక బ్రిడ్జి వద్దకు రాగానే మాచర్ల పట్టణం నుండి వెల్దుర్తి వైపు వెళుతున్న ఓ ప్రైవేటు స్కూల్ బస్సును ఢీకొనడంతో వెంకటేశ్వర్లు బ్రిడ్జిపై నుండి పక్కనే ఉన్న పొలంలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న వెల్దుర్తి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వెంకటేశ్వర్ల మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వెంకటేశ్వర్లు మృతితో కుటుంబ సభ్యులు భోరున విలపించారు. వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఆరు నెలల కుమారుడు ఉన్నారు. రచ్చుమల్లపాడు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రమైన ఫిరంగిపురం మార్నింగ్ స్టార్ కళాశాల సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. తూర్పుగోదావరి జిల్లా అన పర్తికి చెందిన వళ్ళు సీతారాముడు నరసరావు పేట నుంచి ద్విచక్ర వాహనంపై గుంటూరు వెళుతున్నాడు. ఫిరంగిపురం శాంతిపేటకు చెందిన తలకోల పవన్ తన పల్సర్ హైస్పీడ్ ద్విచక్ర వాహనంపై ఫిరంగిపురం సెంటర్ నుంచి శాంతిపేటకు వెళుతున్నాడు. సీతారాముడు స్థానిక పాపారావు హోటలుకు వెళ్లేందుకు ద్విచక్ర వాహనం తిప్పుబోయే క్రమంలో పల్సర్ బండి వెనకనుంచి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది.ప్రమాదంలో సీతా రాముడికి తీవ్ర గాయాలయ్యాయి. పవన్‌కు స్వల్ప గాయాల య్యాయి. గాయపడిన క్షత గాత్రులను వైద్యం కోసం ఆసుపత్రులకు తరలించారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై సురేష్ కుమార్ సూచనల మేరకు ఏఎస్ఐ మురళి సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

గుండెపోటుతో ట్రాఫిక్ ఎఎస్ఐ మృతి

ప్రజాశక్తి - తుళ్లూరు

మృతి చెందిన ట్రాఫిక్ ఎఎస్ఐ రవీంద్ర

గుండెపోటుతో తుళ్లూరు ట్రాఫిక్ ఎఎస్ఐ రవీంద్ర (55) బుధవారం మృతి చెందారు. మందడంలో విధులు ముగించుకొని కారులో గుంటూరు వెళుతుండగా మార్గమధ్యంలో తుళ్లూరులోని ఆర్‌వి ఆర్ కాంట్రాక్ట్ సంస్థకు చెందిన కార్మికుల గృహ సముదాయాల వద్దకు రాగానే గుండెపోటుకు గురయ్యారు. వెంటనే కారును రోడ్డు మీద నిలిపారు. కారును గమనించిన ట్రాఫిక్ కానిస్టేబుల్, మరికొందరు అక్కడకు చేరుకుని ఎఎస్ఐని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా వైద్యాధికారి శ్రీనివాస్ పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు.

మహారాజశ్రీ అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్ట్, నరసరావుపేట
H.M.O.P. No. 120/2028

అయినవోలు సత్య శ్రీకాంత్ ..... పిటీషనరు
వర్సెస్
అయినవోలు @ చందోలు రమ్యకృష్ణ .... రెస్పాండెంట్

To
అయినవోలు @ చందోలు రమ్యకృష్ణ,
(భర్త) సత్య శ్రీకాంత్, (తండ్రి) చందోలు కోటేశ్వరరావు, నివాసము, డోర్ నెం. 5-92, గాంధీ విగ్రహం దగ్గర, కారంపూడి టౌన్, పల్నాడు జిల్లా.

పై నెంబర్ H.M.O.P. No. 120/2025 లో, మీకు నోటీసులు పంపగా, మీరు తీసుకోనందున, మీకు నోటీసు నిమిత్తమై, శ్రీ కోర్ట్ వారు పేపర్ ప్రకటన ద్వారా నోటిసు పంపుటకు ఆర్డర్ వేసియున్నారు. ది. 08-09-2025 వ తేదికి వాయిదా అయివున్నది. కావున ది. 08-09-2025 వ తేదీన, ఉదయం గం. 10.30 నిమిషములకు కోర్ట్ వారి యెదుట, మీరు స్వయముగా గాని లేదా వకీలు ద్వారాగాని హాజరు అయ్యి, మీకు ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలసియున్నది. లేనియెడల, మీ పరోక్షమందు చట్టప్రకారము తీర్మానించబడునని, ఇందుమూలముగా మీకు తెలియజేయడమయినది.

వాయిదా తేదీ: 08-09-2025

శ్రీ డి.వి.డి.నాగేశ్వరరావు,
పిటిషనరు తరపు న్యాయవాది,
నరసరావుపేట.
సెల్ : 9849122871.

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
MVOP. NO. 2393 OF 2024

Between:
NetiSeethaMaha Lakshmi.
...Petitioner
And
Karri VenkataDurga and Others
...Respondents

To,
1.Karri VenkataDurga,W/o. K.Satyanarayana, Occ:Owner of Auto bearing no.AP 39 UK 1790,R/o.H.No.14-409,Siva Durgapuram, Krishna Nagar,Tadepalli, Guntur Dist.
...R1

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on **25-9-2025.**at **10.30** am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)

G.SAI BABU
T.MANJULA
Advocates
Huda Complex, Kothapet, Hyderabad.

CHANGE OF NAME

I, **TUMMALA MANISH (Old Name), S/o. TUMMALA RAJASEKHAR REDDY,** R/o. Flat No.1B, Satuluru House, 1st Line, Vidya Nagar, Near Little Flower School, Guntur-522007, I have Changed my name from **TUMMALA MANISH (Old Name)** to **TUMMALA MANISH REDDY (New Name)** hence forth be known as **TUMMALA MANISH REDDY (New Name)** for all purposes.

దావాసమన్లు
మహారాజశ్రీ గుంటూరు 3వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.1787/2022

ఊటుకూరి సత్యనారాయణ ....వాది
వర్సెస్
చింత హనుమంతరావు ... ప్రతివాది

టు :
చింత హనుమంతరావు, తండ్రి: బాలసైదయ్య, పాత డోర్‌నెం.7-17-37, కొత్త డోర్ నెం. 32-14-1279, ఫస్ట్‌ఫ్లోర్, 5వ లైన్, శ్రీనగర్, గుంటూరు కు నోటీసు

ఈ నెం. దావాను వాది ప్రొనోటు బాకీ రికవరీ కోరుచూ సదరు ప్రతివాది పై దాఖలు చేసివున్నారు. సదరు దావాలో ప్రతివాదికి కోర్టుద్వారా సరైన అడ్రస్‌నకు సమన్లు పంపుచున్నను సమన్లు ముట్టక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు నిమిత్తం ది. 12-09-2025నకు వాయిదా వేసివున్నారు. కనుక వాయిదా నాడు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టువారి యెదుట ఉదయం 10-30 గం.లకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

ఎ.ఆర్.శ్రీనివాసమూర్తి,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

Suit Summons
IN THE COURT OF THE HON'BLE I ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: SATTENAPALLI
OS No:117/2024

Between:
Union Bank Of India,Amaravathi Branch, Amaravathi Rep. By its Branch Manager
......Plaintiff
And
M/s. Sagar Enterprises and Furniture, Prop: Goli Siva Sankara Rao.....Defendant

To,
M/s. Sagar Enterprises and Furniture, Prop: Goli Siva Sankara Rao,S/o. Goli Ramulu 6-6-38, 8/2 Arundelpet,Guntur.

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:29-08-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:29-08-2025

ఎం.సుబ్బారావు,
వాది తరపు అడ్వకేట్,
గుంటూరు, సెల్: 9393937176.

LOSS OF PASSPORT

I, KADIYALA LALITH SAGAR S/o Venkateswararao R/o D.No:12-1-4/1, Prakash Nagar, Narasaraopet, Palnadu Dt, AP-522601. I have lost my Original Passport No. U8919212, While Traveling in France Country on 4/07/2025, If anybody found it please inform me at the above address & Cont:7095457999.

10వ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినది

పల్నాడు జిల్లా,నరసరావుపేట పట్టణం, ప్రకాష్ నగర్ R/o D.No. 12-20-4/26-2 కు చెందిన వెలగటూరి పుణ్య ప్రహర్షిణి D/o వినోద్‌బాబు అను నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా 2023వ ఏడాదిలో 10 వ తరగతి పూర్తి చేసి పొందిన ఒరిజినల్ (Roll.No. 2315100204) సర్టిఫికెట్ ది.20-07-2025న ఇల్లు మారుతున్న క్రమంలో ఎక్కడో పడిపోయినది. ఎంత వెదికనను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్ నందు లేదా సెల్ నెం.9849124371 నందు సంప్రదించగలరు.

BEFORE THE HONOURABLE MOTOR VEHICLES ACCIDE NT CLAIMS TRIBUNAL: NARASARAOPET, [In the Court of the Honourable XIII Addl. District Judge, Narasararaopet]
M.V.O.P. No. 66/2024.

Between:
Suguna Atluri ......Petitioner.
Vs
Manepalli B.V.L. N.C. Kiran and others
... Respondents

Respondent 1: MANEPALLI B. V. L.N.C. KIRAN S/O. RAMANJANE YULU, R/O.4-5-165/1, 2ND LANE, KORITIPADU, GUNTUR-522006.

పై నంబర్ కేసు నందు మీరు మొదటి రెస్పాండెంట్ అయి ఉన్నారు. పై కోర్టు వారి నుంచి మీకు అనేక పర్యాయములు నోటీసులు జారీ చేసినను ఉద్దేశ్య పూర్వకంగా మీరు నోటీసులు తీసు కొనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలి యచేయున దేమనగా మీ యొక్క నోటీసు నిమిత్తం ది: 10.9.2025 వ తేదీ నాడు వాయిద అయి ఉన్నది. కావున వాయిదా రోజున ఉదయం 10.30 గంటలకు మీరు ప్రత్యక్షంగా గాని, న్యాయవాది ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు.లేని ఎడల పై కేసును మీ పరోక్షమున తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేదీ: 10.9.2025

ఇట్లు
కమ్మకల్లు సంగమేశ్వరరావు,
పిటిషనర్ తరపు న్యాయవాది,
మున్సిపల్ కార్యాలయం ఉత్తరం వైపు,
ఎన్. ఆర్.టి. సెంటర్, చిలకలూరిపేట-522616
పల్నాడు జిల్లా .సెల్ నం.9912281014.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు నందు.. నరసరావుపేట.
O.S No; 165/2018

ఎదిరి
ఆవుల భాగ్యలక్ష్మి ....పిటిషనర్/వాది
మరియు
1) తోట నాగేశ్వరరావు (Died) మరియు ఇతరులు
...రెస్పాండెంట్స్/ప్రతివాదులు.
2) పేరిసెట్ల ధనలక్ష్మి W/o కోటి నాగేశ్వరరావు R/D No:5-471/1 నరసరావుపేట సెంటర్, చిలకలూరిపేట పట్టణం, పల్నాడు జిల్లా.(D4)
3) తోట నాగరాణి W/o నాగేశ్వరరావు, R/D No; నున్నవారివీధి,పురుషోత్తమపట్నం, చిలకలూరిపేట పట్టణం, పల్నాడు జిల్లా. (D7)
4) తోట నాగమణి w/o రామకృష్ణ R/D No; పుల్లప్పులవారివీధి, 36వ బ్లాక్, పురుషోత్తమపట్నం, చిలకలూరిపేట పట్టణం, పల్నాడు జిల్లా. (D8)

మీకు పై నెంబర్ దావాలో శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేసి ఉన్నారు. కావున శ్రీ కోర్టు వారు ది.9-09-2025న మీ హాజరు నిమిత్తం వాయిదా వేసి ఉన్నారు. కావున తమరు సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 ని.లకు మీరు శ్రీ పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా ది.9-09-2025

ఇట్లు.
ఎస్.వి రమణా రెడ్డి, న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.
సెల్ నెం.9908670264

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు నందు.. నరసరావుపేట.
IA No;272/2025 IN O.S No:165/2018

బిట్వీన్
ఆవుల భాగ్యలక్ష్మి ....పిటిషనర్/ప్లయింటిఫ్
మరియు
1) తోట నాగేశ్వరరావు (Died) మరియు ఇతరులు
...రెస్పాండెంట్స్/ప్రతివాదులు.
4) పేరిసెట్ల ధనలక్ష్మి W/o కోటి నాగేశ్వరరావు R/D No.5-471/1 నరసరావుపేట సెంటర్, చిలకలూరిపేట పట్టణం, పల్నాడు జిల్లా.
5) పోతుల శేషాద్రి S/o రామ సుబ్బయ్య R/D No. 35-86, పురుషోత్తమపట్నం, చిలకలూరిపేట పట్టణం, పల్నాడు జిల్లా.
8) తోట నాగమణి w/o రామకృష్ణ R/D No; పుల్లప్పులవారి వీధి, 36వ బ్లాక్, పురుషోత్తమపట్నం, చిలకలూరిపేట పట్టణం, పల్నాడు జిల్లా.
11) తోట సతీష్ కుమార్ S/o నాగేశ్వరరావు (Late) R/D No;35-89, నున్నవారివీధి, పురుషోత్తమ పట్నం, చిలకలూరిపేట పట్టణం, పల్నాడు జిల్లా.
12) తోట వినోద్ కుమార్ S/o నాగేశ్వరరావు (Late) R/D No;35-89, నున్నవారివీధి, పురుషోత్తమ పట్నం, చిలకలూరిపేట పట్టణం, పల్నాడు జిల్లా.

మీకు పై నెంబర్ దావాలో శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేసి ఉన్నారు. కావున శ్రీ కోర్టు వారు ది.9-09-2025 న మీ హాజరు నిమిత్తం వాయిదా వేసి ఉన్నారు. కావున తమరు సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 ని.లకు మీరు శ్రీ పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా న్యాయవాది గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా ది.9-09-2025

ఇట్లు.
ఎస్.వి రమణా రెడ్డి, న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.
సెల్ నెం.9908670264

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు..
I.A ; 518/2025 IN O.S ; 197/2020

బిట్వీన్ :
రావిపాటి నాగేశ్వరరావు వగైరాలు
...పిటిషనర్/వాదులు
ఎదిరి
బండ్లమూరి శ్రీనివాసరావు, వగైరాలు
..... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

To,
R7) బండ్లమూరి లీలావతి w/o కోటేశ్వరరావు (లేట్) C/o బండ్లమూరి కోటయ్య R/o ఇస్సపాలెం గ్రామం, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా.

ఇందలి పై నెంబర్ దావాలో 1వ ప్రతివాది అయిన బండ్లమూరి శ్రీనివాసరావు చనిపోయినందున ఆయనకు వారసురాలిగా మిమ్మలను పార్టీగా చేర్చుటకు I.A. 518/2025 నెంబరున పిటిషన్ దాఖలు చేసి మీకు నోటీసు నిమిత్తం శ్రీ పైకోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున I.A 518/2025 లో మిమ్మల్ని బండ్లమూరి శ్రీనివాసరావుకు వారసురాలిగా చేర్చవలసిందిగా దాఖలు చేసిన పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. ది.3-09-2025న వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మిమ్మల్ని ఎందుకు వారసురాలిగా చేర్చకూడదో తెలుపుకొనవలెను. లేనియెడల మీపై పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా ది.3-09-2025

ఇట్లు.
ముత్తవరపు వెంకటేశ్వర్లు చౌదరి,
పిటిషనర్ తరపు న్యాయవాది, నరసరావుపేట.

గుంటూరు నగరపాలక సంస్థ

"ఇ" ప్రొక్యూర్మెంటు టెండరు ప్రకటన

ఇ.టి. నెం 12,28 /2025-26 **తేది. 18-08-2025**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను "ఇ" ప్రొక్యూర్మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా టెండర్ పద్ధతిన రిజిష్టరు కాంట్రాక్టుదారుల నుండి టెండర్ కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (procurement platform) వద్ద చూడవచ్చును.

"ఇ" ప్రొక్యూర్మెంట్ టెండర్ ఇ.టి. నెం.12,28 /2025-26

మొత్తం పనుల సంఖ్య	-	05
అంచనాలు మొత్తం	-	5,95,47,000/-
పని వివరములు	-	రోడ్లు, కాలువలు, పైపులైన్లు మరియు ఇతర పనులు
టెండరు బిడ్లు కనపడు తేది	-	14-08-2025 ఉ॥ 10:30 గం॥లకు
టెండరు బిడ్లను వేయుటకు ఆఖరు తేది	-	28-08-2025 సా॥ 3:00 గం॥లకు
టెండరు బిడ్లను తెరచు తేది	-	28-08-2025 సా॥ 3.30 గం॥లకు

సం॥ సూపరింటెండింగ్ ఇంజినీర్,
నగరపాలక సంస్థ గుంటూరు

వినతిపత్రం అందజేస్తున్న మొండితోక రామారావు, శ్రీనివాసరావు

పశువుల సంత ఏర్పాటు కోసం వినతి

మంత్రి అచ్చెంనాయుడును కలిసిన యార్డు ఛైర్మన్

ప్రజాశక్తి- రొంపిచర్ల

వ్యవసాయ మార్కెట్ యార్డులో పశువుల సంత ఏర్పాటు చేయాలని కోరుతూ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంనాయుడికి వినతి పత్రం అందజేసినట్లు యార్డు ఛైర్మన్ మొండితోక రాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో పశువుల సంత ఏర్పాటు చేయాలని నరసరావుపేటలో రెండు రోజుల కిందట జరిగిన నరసరావుపేట, రొంపిచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డుల నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అచ్చంనాయుడు హాజరైన సందర్భంగా ఆయనను కలిసి పశువుల సంత ఏర్పాటు విషయమై చర్చించినట్లు ఆమె తెలిపారు. వినతిపత్రంపై మంత్రి అచ్చెంనాయుడు సానుకూలంగా స్పందించారని అన్నారు. వ్యవసాయమార్కెట్ యార్డు ఛైర్మన్‌గా తన నియామకానికి సహకరించిన నరసరా వుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు, టిడిపి నాయకులకు, ప్రమాణ స్వీకార కార్యక్రమం విజయవంతం చేసిన వారందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి మొండితోక రామారావు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తహశీల్దార్ కిరణ్ కుమార్‌కు సన్మానం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ తహశీల్దారుగా, ఉత్తమ రెవెన్యూ ఇన్‌స్పెక్టరుగా అవార్డు పొందిన బి.కిరణ్ కుమార్, ఐ.అనిల్ కుమార్‌ను మాచర్ల తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది బుధవారం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ కార్యాలయ సిబ్బంది సమిష్టి కృషి వలన తనకు అవార్డు వచ్చిందని అన్నారు. అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని వివరించారు. తనను సన్మానించిన కార్యాలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వీఆర్వోలు, వీఆర్‌ఏలు, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్త్రీశక్తికి దూరంగా రెంటచింతల మండలం

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని మహిళలకు స్త్రీశక్తి యోగం దక్కలేదు ఆయా గ్రామాలకు ఒక్క ఉచిత బస్సు కూడా లేకపోవడమే ఇందుకు కారణం. ఈనెల 15న రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ పథకాన్ని ఎమ్మెల్యేలు అట్టహాసంగా ప్రారంభించారు. మన ఊరుకు బస్సు వస్తుందని మహిళలు ఆశ పడ్డారు మండలంలో 11గ్రామాలు ఉంటే ఒక్క రెంటచింతల కు తప్ప మిగతా పది గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. గ్రామస్తులు గతంలో బస్సులో కాకుండా ఆటోలలో ప్రయాణిస్తుండడంతో ఆర్టీసీ బస్సు సర్వీస్‌లను నిలిపివేశారు. స్కూల్ విద్యార్థులు బస్సు ముఖం చూడక సంవత్సరాలు అయింది. మా గ్రామాలకు బస్సులు నడిపితే ఈ పథకాన్ని ఉపయోగించుకుంటామని పలువురు మహిళలు తెలుపుతున్నారు

ఒకరోజు ఇన్నర్ ఇంజినీరింగ్ వర్క్‌షాప్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని కేసానుపల్లి గ్రామం లోని ఎంఏఎం మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం బీటెక్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఇన్నర్ ఇంజనీరింగ్‌పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య ఒక ప్రకటనలో తెలిపారు. వర్క్‌షాప్‌కి సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు హాజరయ్యారు. విద్యార్థులలో బలహీనతలను గుర్తించి వాటి స్థానంలో శక్తివంతమైన ఆలోచనలతో నింపగలిగితే ఉన్నతమైన స్థాయికి చేరుకుంటారని కళాశాల ఛైర్మన్ ఎంఆర్.శేషగిరిరావు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నామారావు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నిబంధనలకు నీళ్లు.. ప్రాణాలు గాలిలో దీపాలు..

పొంగిపొర్లుతున్న వాగుల్లో యథేచ్ఛగా ప్రయివేటు స్కూళ్ళ బస్సులు

ప్రజాశక్తి - రొంపిచర్ల

అధికారుల ఉదాసీనం... ప్రయివేటు స్కూళ్ళ యాజమాన్యాల ఇష్టారాజ్యం వెరసి చిన్నారుల ప్రాణాలతో చెలగాటం ఆడే పరిస్థితి దాపురించింది. వివరాలలోకి వెళితే మండల ప్రధాన కేంద్రంతోపాటు పలు గ్రామాల నుంచి నిత్యం వేలసంఖ్యలో చిన్నారులు తమ చదువుల కోసం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట, బాపట్ల జిల్లా సంతమాగులూరు మండల పరిధిలోని ప్రయివేటు పాఠశాలలకు స్కూలు బస్సులు, వ్యాన్ల రాకపోకలు సాగిస్తుంటారు. కొన్ని స్కూళ్ళ యాజమాన్యాలు నిబంధనలకు నీళ్లొదిలి తమ ఇష్టానుసారం బస్సులు నడుపుతున్నప్పటికీ చర్యలు తీసుకోవాల్సిన పోలీసు, రవాణా శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మండల పరిధిలోని పలు ప్రయివేట్ పాఠశాలలకు సంబంధించి ప్రస్తుతం 30 నుంచి 40వరకు బస్సులు, వ్యాన్లు నడుస్తున్నాయి. ఈ వాహనాలు అన్నిరకాల అనుమతులు తీసుకుని మాత్రమే నడపాల్సి వుంది. ప్రథమ చికిత్స బాక్సులు ఉండాలి. వాహనచోదకుల ఆరోగ్య పరిస్థితికి సంబంధించి డాక్టర్ ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందాల్సి ఉంటుంది. ఇవేమి పట్టించుకోని యాజమాన్యాలు తమ ఇష్టానుసారం బస్సులు నడుపుతున్నారు. దీంతో చిన్నారుల ప్రాణాలు గాల్లో దీపాలుగా తయారయ్యాయి. విపరీతమైన వేగంతో వాహనాలు నడుపుతుండటంతో చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందరు వాహన చోదకులు మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడుపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రయివేటు స్కూళ్ళ బస్సులు, వ్యాన్లపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సాఫ్ట్ బాల్ జట్టుకు ముగ్గురు ఎంపిక

ప్రజాశక్తి - రొంపిచర్ల

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఉమ్మడి గుంటూరు జిల్లా సీనియర్ సాఫ్ట్‌బాల్‌కు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు బియం సుభానీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కొమెరపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా సీనియర్ సాఫ్ట్‌బాల్ జట్టు ఎంపిక పోటిలో అత్యంత ప్రతిభ కనబరిచి తమ పాఠశాల విద్యార్థులు పి.చంద్రిక, బి.శ్రీలక్ష్మి, వి.శ్రీదేవి ఎంపికయ్యారని అన్నారు. వీరు త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి సీనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని అన్నారు. వీరిని ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు సైదయ్య, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ ఏడు కొండలు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, అభినందించారు.

ఎంపికైన విద్యార్థులు

కేంద్ర మంత్రిని కలిసిన ఎంపి శ్రీకృష్ణ దేవరాయలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఢిల్లీలో కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీని టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కష్ణ దేవరాయలు కలిశారు. ఈ సందర్భంగా ఆయన పల్నాడు ప్రాంతంలోని ప్రధాన రహదారుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రిని కోరారు. కొండమోడు - పేరేచర్ల 4 వరసల జాతీయ రహదారి (167ఏజి) నిర్మాణానికి అన్ని అనుమతులు లభించినప్పటికీ పనుల్లో గణనీయమైన పురోగతి కనిపించడం లేదని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్మాణాన్ని వేగవంతం చేసేలా చొరవ చూపాలని కోరారు. చిలకలూరిపేట-నకరికల్లు జాతీయ రహదారి ప్రాజెక్టుకు లెటర్ అఫ్ అవార్డు ఇంకా జారీ కాలేదని, దీనికి తోడు నరసరావుపేట బైపాస్ ప్రభావిత రైతులు మెరుగైన పరిహారం కోరుతూ హైకోర్టును ఆశ్రయించడంతో మధ్యంతరస్టే ఆదేశాలు జారీ అయ్యాయన్నారు. సిఏఎల్‌ఏ అవార్డు ఇవ్వలేక పోవడంతో ప్రాజెక్టు నిలిచిపోయిందని ముందుకు తీసుకెళ్లేందుకు తక్షణ పరిష్కారం అవసరమని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిత్వ శాఖ తక్షణ జోక్యంతో సమస్యలు పరిష్కరించి, పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీని ద్వారా కనెక్టివిటీ మెరుగుపడి, ట్రాఫిక్ రద్దీ తగ్గి, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఊతం లభిస్తుందన్నారు.

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ఎంపి లావు శ్రీకష్ణ దేవరాయలు

పత్తి దిగుమతి సుంకం తొలగింపు దారుణం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఇతర దేశాల నుండి దిగుమతి అయ్యే పత్తి మీద అన్ని రకాలైన సుం కాలను మినహాయించాలని కేంద్ర ప్రభుత్వం మంగళవారం నిర్ణయించటం దారుణమని నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ నిర్ణయంతో పత్తి రైతులకు మరణ శిక్ష విధించినట్లు అవుతుందన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఇది రైతు వ్యతిరేక చర్య అని ఖండించింది. పత్తిపై దిగుమతి సుంకాన్ని తొలగించే ప్రభుత్వ నోటిఫికేషన్ పత్తి రైతులపై తీవ్రప్రభావం చూపుతుందన్నారు. రైతులు, ప్రజాస్వామిక వాదులందరూ తీవ్రంగా అభ్యంతరం చెప్పాలన్నారు. ఇది దేశంలో పండించే ప్రతి ధరపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందన్నారు. రైతులు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా పత్తి రైతులకు కనీస మద్దతు ధర ఎప్పుడు రాలేదని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం క్వింటాల్ పత్తికి రూ. 10,075లుగా రావాలి. కానీ ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రూ.7710 మాత్రమే. ఆ రేటుకి కూడా పత్తి అమ్ముడు పోవడం లేదు. దిగుమతి సుంకం ఎత్తి వేస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పత్తి రైతులకు తీవ్ర ప్రమాదాన్ని కలగిస్తుందన్నారు. గత సంవత్సరం పండించిన పొగాకును సరైన ధరకు కొన్నవారే లేరు. ఇప్పటికీ సగం పొగాకు రైతులు వద్ద మిగిలి ఉంది. కంపెనీల చేత పొగాకుని ప్రభుత్వం కొలిపించలేకపోయింది. రైతుల ఆందోళనకు స్పందించి ప్రభుత్వం మార్క్ ఫెడ్ సంస్థను పొగాకు కొనటానికి ఏర్పాటు చేసింది. ఆ సంస్థ పూర్తిగా కొనలేదు. సరైన రేటు కూడా ఇవ్వలేదు. ఈ సంవత్సరం పొగాకును వేయవద్దని ప్రభుత్వం ప్రకటించింది. పత్తివేద్దామనుకుంటే దిగుమతి సుంకం తొలగింపుతో పత్తికి రేటు వచ్చేటట్టుగా లేదు. మిర్చికి ఖర్చులు, తెగుళ్ళు ఎక్కువ రావటమే కాకుండా ధరా పడి పోయింది. ఈ పరిస్థితుల్లో పత్తి దిగుమతులని ఆహ్వానించటం రైతులకు తీవ్రనష్టం కలిగిస్తుంది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధరను నిర్ణయించి ఆ ప్రకారం రైతుల పంటలు కొనాలి. ముందే ఏ పంట వేస్తే ప్రభుత్వం ఆదుకుంటుందో తెలియచేయాలి. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నిర్ణయాన్ని ఉపసంహరించుకుని పత్తి రైతులకు మేలు చేయాలని ఆయన కోరారు.

స్టాల్‌ను సందర్శించిన రైతులు, అధికారులు

మార్కెట్ యార్డులో కిసాన్ మేళా

ప్రజాశక్తి - వినుకొండ

కిసాన్ మేళ సందర్భంగా మార్కెట్ యార్డ్‌లో వివిధ కంపెనీల విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్‌లో నూతన వంగడాలు పురుగు మందులు, సూక్ష్మ పోషకాలు ప్యాకెట్లను రైతు సోదరులు పరిశీలించారు. ఈనెల 19వ తేదీనన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చం నాయుడు, చీఫ్‌విప్, వినుకొండ శాసనసభ్యులు జి.వి.ఎస్ ఆంజనేయులు, డిసిసిబి ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు, సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ, జనసేన జిల్లా ప్రెసిడెంట్ గాదె వెంకటేశ్వరరావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు శశి కుమార్, పల్నాడు కలెక్టర్ అరుణ్ బాబు స్టాళ్లను సందర్శించారు. జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట్రావు, వినుకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు రవికుమార్ ఐదు మండలాల వ్యవసాయాధికారులు, విస్తరణాధికారులు రైతు సేవా కేంద్ర సిబ్బంది, ఎరువులు, పురుగుమందుల అసోసియేషన్, రైతు సోదరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న మెగాస్టార్ చిరంజీవి అభిమానులు

చిరంజీవి అభిమానుల రక్తదానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి ఈనెల 22న పుట్టిన రోజు సందర్భంగా నరసరావుపేట చిరంజీవి యువత ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అరండల్ పేటలోని విజయ బ్లడ్ బ్యాంక్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీ క్లబ్ ఆంధ్ర రీజినల్ కోఆర్డినేటర్, వాగ్దేవి విద్యాసంస్థల సెక్రటరీ రాయల శ్రీనివాసరావు హాజరీ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నరసరావుపేట చిరంజీవి యువత అధ్యక్షులు అద్దెపల్లి ఆనంద్ బాబు తెలిపారు. చిరంజీవి యువత నాయకులు కష్ణంశెట్టి గోవిందరావు, బ్రహ్మం, గుప్తా శ్రీకాంత్, హనుమంతరావు, ధమలం కొండలు, మోదుగుల ఏమయ్యా, గొట్టిపాటి శివ, వినయ్, సయ్యద్ గౌస్, కష్ణ శెట్టి సిద్దయ్య, బీమా సాంబయ్య, అప్పిశెట్టి పద్మ, చింతా సుబ్బు,ముత్యాల పుల్లారావు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న డిఎస్‌పి హనుమంతరావు

విద్యార్థికి డిఎస్పీ ఆర్థిక సాయం

ప్రజాశక్తి సత్తెనపల్లి టౌన్

పట్టణ డిఎస్పీ హనుమంతరావు విద్యార్థికి ఆర్థిక సాయం అందజేశారు. పట్టణానికి చెందిన హరిప్రసాద్ రెండవ కుమారుడు హర్ష ఆర్కే ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. హర్ష పరీక్ష ఫీజు కట్టలేని స్థితిలో ఉన్నాడని తెలుసుకున్న డిఎస్పీ తన కార్యాలయానికి పిలిపిం చుకొని అవసరమైన రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన మాట్లా డుతూ సీనియర్ న్యాయవాదులు బగ్గి నరసింహారావు, దివ్వెల శ్రీనివాసులు హర్ష ఫీజు కట్టలేని పరిస్థితిలో వున్నాడని తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు.కార్యక్రమంలో న్యాయవాదులు బగ్గి నరసింహారావు, దివ్వెల శ్రీనివాస్ ఉన్నారు.

కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ ఇవ్వాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మన్నవ నాగమల్లేశ్వరరావు కోరారు. రాష్ట్రవ్యాపితంగా కౌలు రైతుల సమస్యల పరిష్కరించాలని కోరుతలూ మండలంలో సచివాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. తుమ్మపూడి, చిలువూరు, కంఠంరాజు కొండూరు గ్రామ సచివాలయాలలో అన్నదాత సుఖీభవ కౌలు రైతులకు వెంటనే ఇవ్వాలని సచివాలయం అధికారులకు మెమో రాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మన్నవ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ కౌలు రైతులకు దేవాదాయ భూమి కౌలు రైతులకు వెంటనే విడుదల చేయాలని భూ యజమాని సంతకముతో సంబంధం లేకుండా గ్రామసభల ద్వారా కౌలు రైతులను గుర్తించి కౌలు కార్డులు ఇచ్చి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలని కోరారు. ఇటీవల అకాల వర్షాలకు రెండుసార్లు వరి ఎద పెట్టి ఉన్నారు, మొత్తం జలమైపోయిందన్నారు. వాటికి నష్టపరిహారం ఎకరాకు 10000 ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈమని అప్పారావు, జెట్టి బాలరాజు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని కొన్ని వారాలగా రావాల్సిన డబ్బులు ఇంతవరకు రాలేదు డబ్బులు వెంటనే విడుదల చేయాలన్నారు. తుమ్మపూడిలో 40 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న వారికి అప్పట్లో డి పట్టాలు ఇచ్చారని, ఈనాటి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల అధ్యక్షులు భీమవరపు అమ్మిరెడ్డి, బుస చిరంజీవి, వి.చౌరి, ఎం.నాగేశ్వరరావు, ఎం.ప్రమీల, ఎం.సుబ్బులు, ఎం.త్రివేణి, ఎం.కృష్ణవేణి, బి.కోటేశ్వరమ్మ, ఎం.లక్ష్మీ, శ్రీ వల్లి, టి.రామారావు, ఎన్.నాగేంద్రం, ఎం.అంజయ్య, ఎన్.తిరుపతిరావు టి.శ్రీనివాస రావు, టి.చింతారావు పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం అధికారులకు మెమోరాండం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

రైతులతో మాట్లాడుతున్న తహశీల్దార్ గోపాలకృష్ణ

రైతులు, నాయకులతో కలిసి పొలాలకు తహశీల్దార్

ప్రజాశక్తి- తెనాలిరూరల్

గుడివాడ గ్రామంలో మురుగునీరు ప్రవేసించిన దేవరపల్లి అగ్రహారపు పంట పొలాలను తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ బుధవారం పరిశీలించారు. ఆగస్ట్ 18న నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో రైతులు సమర్పించిన వినతిపై తహశీల్దార్ క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. సుమారు 200 ఎకరాల్లో అగ్రహారపు పంట పొలాలను సాగుచేస్తున్నట్లు రైతులు విన్నవించారు. కొలకలూరు వద్ద నిర్వహిస్తున్న రైల్వే పనులు కారణంగా తూములు తొలగిపోయి మురుగునీరు పంటపొలాల్లోకి ప్రవేశించినట్లు తెలియజేశారు. తహశీల్దార్ మాట్లాడుతూ రైతులు సమన్వయంతో వ్యవహరించాలని, సమస్య ఎదుర్కొంటున్న పోలాలను, కాల్వలను సర్వే చేయించి మురుగునీరు ప్రవేసించకుండా పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు నాగుబోయిన సుబ్రహ్మణ్యం కంచర్ల రవి, తిరుమల వెంకయ్య, కె.గగరిన్, అప్పల శివరామకృష్ణ, తురక వెంకట్రావు, బండి సుధాకర్, వీఆర్వో కె.భానుకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు అందజేస్తున్న వ్యవసాయాధికారి కిషోర్

ఎరువుల కోసం ఆందోళన వద్ద

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఎరువుల కోసం రైతులు ఆందోళన చెందవద్దని, గ్రామాల్లోని రైతుసేవా కేంద్రాల్లో, పీఏసీఎస్‌లో ఎరువులు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయని గుంటూరు రూరల్ మండల వ్యవసాయ అధికారి బి.కిషోర్ అన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెం, చల్లావారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కిశోర్ మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు తప్పని సరిగా రైతు సేవా కేంద్రంలో వి.ఎ.ఎ.ని కలిసి పంట నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. వెంగళాయపాలెం పిఆర్‌పి అనసూయ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆళ్ల కృష్ణ మూర్తి ,గ్రామ వ్యవసాయ అసిస్టెంట్ వేణు మాధురి, ప్రకృతి వ్యవసాయ సిఆర్‌పి అనసూయ సరిత, సిబ్బంది, నిరంజని, పంచాయతీ సెక్రటరీ, గ్రామాల రైతు సోదరులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని : కౌలు రైతు సంఘం

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని వెలవర్తిపాడు గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బోట్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం స్థానిక సచివాలయ పంచాయతీ సెక్రటరీకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలురైతులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలన్నారు. గ్రామంలో త్రాగు నీరు కొనుగో ప్రజలు ఎంతగానో ఇబ్బందులు పడుతున్నారన్నారు. మంచినీటీ చెరువు సమస్య, పారిశుధ్యం మెరుగుపర్చాలని కోరారు. కౌలు గుర్తింపు కార్డులు లేనందున పంటరుణాలు, ప్రభుత్వ సబ్సీటీలు, అన్నదాత సుఖీభవ పథకం ఆమలు చేయడం లేదని అన్నారు. నాగార్జునసాగర్ బ్రాంచ్ కెనాల్ కాలువనుండి గ్రావిటి పైపుల లైను లేనందున చెరువునీరు సరిగా అందడంలేని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.ఇమామ్ షరీఫ్, ఎస్.కె.సుభాని, ఎస్.కె.కాజా జానీ, ఆన్సర్ భాష, విశదల సుభాని, తదితరులు పాల్గొన్నారు.

వినపత్రం ఇస్తున్న కౌలు రైతు సంఘం నాయకులు

కలెక్టరేట్ వద్ద 25న రజక వృత్తిదార్ల ధర్నా

కరపత్రాల పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రాజకీయ వృత్తిదారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఈనెల 25వ తేదీన గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుబ్బారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఎంటిఎంసీ పరిధిలోని ఇప్పటం గ్రామంలో సంఘ నాయకులతో కలిసి విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. సుబ్బారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల మేనిఫెస్టోలో రజకులకు సామాజిక రక్షణ చట్టం చేస్తామని, రజక అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్‌కు రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన నిధులు రజకుల అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పారన్నారు. ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని కోరుతూ25న జరిగే ధర్నాలో రజక ఉత్తిదారులందరూ పాల్గొనాలని కోరారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లభాపురం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రజకులకు సామాజిక రక్షణ చట్టం వెంటనే తేవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి తాడేపల్లి నగర కార్యదర్శి పాగోల శ్రీనివాసరావు, రజకితిదారుల సంఘం ఇప్పటం గ్రామ కార్యదర్శి నిన్నేపల్లి లక్ష్మీనారాయణ, మంచికలపూడి వెంకటేశ్వరరావు, పిన్నేపల్లి నాగేశ్వరరావు, దుర్గారావు, రాజు, పిన్నేపల్లి పద్మ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార, దారుఢ్య శిబిరాన్ని ప్రారంభించిన శాప్ ఛైర్మన్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డైక్‌మెన్ ఆడిటోరియం ప్రాంగణంలో సి.ఎస్.ఆర్, ఫుడ్ సైన్స్, న్యూట్రిషన్ అండ్ డైటిటిక్స్ మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పోషకాహార పరీక్షలు, కౌన్సిలింగ్ కేంద్రాన్ని రెండవ రోజు శాప్ ఛైర్మన్ ఏ.రవినాయుడు ప్రారంభించారు. ఈ సందర్భముగా రవి నాయుడు మాట్లాడుతూ సమాజంలో వైద్య పరీక్షలు ఎంతో వ్యయంతో కూడుకున్నవి అని అటువంటి సేవలను విద్యార్థులు, ఉద్యోగులకు ఉచితంగా అందించడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ మంచి ఆహారపు అలవాట్లతో పాటు రోజువారి కార్యక్రమాలలో క్రీడలు ఉండేలా చూడాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం పాల్గొని స్వయంగా అన్ని పరీక్షలు చేయించుకొని కార్యక్రమ నిర్వాహకులని అభినందించారు. వీలైతే ఇటువంటి సేవలను వర్సిటీలోని వివిధ విభాగాల దగ్గరకు వెళ్ళి, అక్కడ నిర్వహించటం వలన ఎక్కువ మందికి ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.ఆర్ విభాగపు సంచాలకులు మరియు ఫుడ్ సైన్స్, న్యూట్రిషన్ అండ్ డైటిటిక్స్ విభాగపు హెచ్.ఓ.డి. డాక్టర్.బి.బబిత, సి.ఎస్.ఆర్ సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎమ్.వెంకట రమణ, విభాగపు అధ్యాపకులు డాక్టర్ శాంతిశ్రీ .కె.వి, డాక్టర్. సి.హెచ్.మంజుల, డాక్టర్. డి.జలజకుమారి, పరిశోధకులు, వినోద్ కుమార్, కిషోర్, అపర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

ఎరువులు అందజేస్తున్న తహశీల్దార్ గోపాలకృష్ణ

రైతులకు కాంప్లెక్స్ ఎరువులు పంపిణీ

ప్రజాశక్తి - తెనాలిరూరల్

గుడివాడ సహకార పరపతి సంఘం కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ ఎడ్ల పార్టీ రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంప్లెక్ ఎరువుల పంపిణి కార్యక్రమంలో తహసీల్దార్ కె.వి.గోపాలకృష్ణ పాల్గొన్నారు. స్థానిక రైతులకు బుధవారం తహశీల్దార్ చేతులమీదుగా కాంప్లెక్ ఎరువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి, స్థానిక రైతులు ఎరువులు కొరత మేరకు ప్రభుత్వం నుంచి యూరియ పంపిణి చేసే విధంగా కృషి చేయాలని తహశీల్దార్‌కు విన్నవించారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టిడిపి నాయకులు బుధవారం బాధితుల ఇంటికి వెళ్లి అందజేశారు. మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలో లామ్ ప్రసాద్, మోర్ల విజయలక్ష్మి, గోనుగుంట్ల శ్రీహరి రావు (లేటు)లకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ చేతుల మీదగా అందజేశారు. ఈకార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, చిట్టిబమ్మ వెంకటేశ్వరరావు, చింతల ఏడుకొండలు, జాలాది సందీప్, మొద్దుకురి రమేష్, కంచర్ల బద్రి, శానం రఘు, గుడిమెట్ల ఎల్లయ్య, కోట అరుణ్ దత్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న టిడిపి నాయకులు

కుంచనపల్లిలో..

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామానికి ఆనారోగ్యంతో బాధపడుతున్న గుడిపూడి ఏసుబాబుకు సీఎం సహాయ నిధి చెక్కును బుధవారం అందజేశారు. ఈసందర్భంగా బాధితులు యేసుబాబు కృష్ణజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి బిరుదు గడ్డ రమేష్, నాయకులు మారుమాక డేవిడ్, బుల్ల మరియదాసు, కొమ్మాజి కఅష్ణ బాబు, మారుమాకా రాజేష్ తదితరులు ఉన్నారు.

అన్ని రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఎరువులు

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఏవో పి.ప్రియదర్శి తెలిపారు. బుధవారం మండలంలోని వేజండ్ల, పాతరెడ్డిపాలెం రైతు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తుంది నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతు కౌలు రైతు కార్డుల యొక్క ప్రాముఖ్యత, ఈ- పంట నమోదు గురించి రైతులకు తెలిపినట్లు చెప్పారు. మండలం లోని అన్ని రైతు సేవా కేంద్రాలలో ఎరువుల అందుబాటులో ఉన్నాయని తెలియచేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.ప్రియదర్శిని, వి.ఎ.ఎ.లు, మండల అధ్యక్షులు మైలా. వెంకంఠ రామరాజు, పార్టీ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

ప్రమాణం చేస్తున్న జెట్టి నాగమల్లేశ్వరరావు

గ్రామీణాభివృద్ధిలో సొసైటీల పాత్ర కీలకం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

గ్రామీణాభివృద్ధిలో కోఆపరేటివ్ సొసైటీల పాత్ర కీలకమని మాజీమంత్రి సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలోని సాయిబాబా దేవాలయంలో బుధవారం ముప్పాళ్ల ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ముప్పాళ్ల పిఎసియస్ సోసైటీ చైర్మన్‌గా జెట్టి నాగమల్లేశ్వరరావు, సభ్యులుగా సాధు వెంకటశివయ్య, యర్రం అప్పిరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. కన్నా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ కొత్తగా నియమితులైన సొసైటీ పాలక వర్గ ప్రతినిధులు సమగ్రాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు డి. నాగేశ్వరరావు, తెలుగుదేశం మండలాధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు, మండల నాయకులు శిరిగిరి వెంకట్రావు, శిరిగిరి గోపాలరావు, నాము శివ, శిరిగిరి శ్రీనివాస రావు, రావిపాటి నానయ్య, రేషన్ డీలర్లు పఠాన్ రఫీ, కందుల మనోజ్, షేక్ మాభుసుభాని,టైలర్ సైదా, పోలూరి యల్లమంద, వీరభద్రం, సయ్యద్ అన్వర్, డి. శ్రీను పాల్గొన్నారు.

బండారు పద్మావతికి డాక్టరేట్

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

డాక్టరేట్ అందుకున్న పద్మావతి

యూనివర్సిటీ మాజీ ఎడ్యుకేషన్ డీన్ సీనియర్ ప్రొఫెసర్ వెంకటరెడ్డి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకుగాను మాచర్ల పట్టణానికి చెందిన బండారు పద్మావతికి ఉస్మానియా యూనివర్సిటీ వారు డాక్టరేట్‌ని ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో 84వ స్నాతకోత్సవంలో యూని వర్సిటీ వైస్ ఛాన్సలర్ కుమార్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఛాన్సలర్ జిశుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ నారాయణ్ సమక్షంలో డాక్టరేట్ పట్టాను బండారు పద్మావతి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె భర్త బండారు నాగేశ్వరరావు, కుటుంబ సభ్యులు, ఆత్మీయులు అభినందించారు.

ఓరుగంటికి విశ్వజనని సేవారత్న అవార్డు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

అవార్డు అందుకుంటున్న ఓరుగంటి

విశ్వజనని మూడవ వార్షికోత్సవ వేడుకలు హైదరా బాదు పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలోని డాక్టర్ నందమూరి తారకరామారావు కళామందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వజనని ఫౌండర్ చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగా లలో స్వచ్ఛందంగా పని చేసే వాళ్లను గుర్తించి అవార్డులు ప్రదానం చేశారు. దానిలో భాగంగా మాచర్లకు చెందిన వాసవి క్లబ్ జోన్ చైర్మన్ , సీనియర్ జర్నలిస్ట్ ఓరుగంటి చెన్నకేశవరావు సేవలను గుర్తించి విశ్వజనని సేవారత్న అవార్డును సినీ నటులు అశోక్ కుమార్, సిని, టీవి నటులు రాగిణి, బాలాజీ, జబర్దస్త్ నటులు అప్పారావు అందజేశారు. ఓరుగంటి చెన్నకేశవరావు మాట్లాడుతూ సమాజంలో సేవలు చేసే వారిని గుర్తించి వారికి అవార్డు రూపంలో ప్రోత్సహించడం వల్ల సేవా కార్యాక్రమాలు మరింత విస్తృతంగా చేసేందుకు ఉత్సాహం కలుగుతుందని అన్నారు. అవార్డు గ్రహీతకు పలువురు నాయకులు, పలు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అభినందనలు తెలిపారు.

చిన్నారులకు కలెక్టర్ పాఠాలు.. సరదాగా కబుర్లు..

చిన్నారితో ఆంగ్ల భాషలో అక్షరాలు చదివిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

విద్యార్థులకు తెలుగు ఇంగ్లీషులో రాయడం చదవడం నేర్పించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అన్నారు. బుధవారం ఆయన దాచేపల్లి పట్టణంలోని రామ్‌నగర్ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక, అంగన్వాడి పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సబ్జెక్టులు వారీగా ఇచ్చే ఫార్మేటివ్ అసెస్మెంట్ బుక్లెట్లను పరిశీలించి ఫార్మేటివ్ అసెస్మెంట్ బుక్లెట్ ద్వారా ప్రతి సబ్జెక్టులో ప్రతి విద్యార్థి అభ్యస స్థాయి తెలుసుకోవచ్చు అన్నారు. సబ్జెక్టులను అర్థం చేసుకోవడంలో విద్యార్థిల అభ్యస్థాయిలో ఆధారంగా తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఆహారాన్ని అందిస్తుం దని విద్యార్థులకు ఎటువంటి లోటు లేకుండా చూడాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై మరింత శ్రద్ధ పెట్టాలని సూచించారు. నాణ్యమైన విద్యను అందించడంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని ఆయన హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం నారాయణపురం అంగన్వాడి పాఠశాలల్లో పిల్లలతో మాట్లాడి ఆంగ్ల భాషలో అక్షరాలను చదివించారు అంగన్వాడీల్లో సైతం పిపిఒ కార్యక్రమాలను ప్రవేట్ పాఠశాలలకు దీటుగా నిర్వహించి విద్యకు సరైన పునాది నిర్మించాలన్నారు.

అసభ్య పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోండి

డిజిపిని కోరిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

డిజిపితో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ నరవిందబాబు

కూటమి ప్రభుత్వంపై సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని నరస రావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు డిజిపి హరీష్ కుమార్ గుప్తాను కోరారు. ఈ మేరకు బుధవారం మంగళగిరిలోని రాష్ట్ర పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డిజిపిని కలిశారు. గత ప్రభుత్వ హయాంలో టిడిపి నాయకులు కార్యకర్తలపై నమోదైన అక్రమ కేసులను తొలగించాలని కోరారు. సోషల్ మీడియా వేదికల ద్వారా కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్య లు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుం టామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సమావేశం రాష్ట్రంలో చట్టం, శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడంతో పాటు, రాజకీయ అసత్య ప్రచారాలను అరికట్టడంలో పోలీసుశాఖ తీసుకునే చర్యలకు కీలకమని భావిస్తున్నారు.

చవితి ఉత్సవాల్లో వివాదాలు వద్దు : సీఐ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పార్టీలకతీతంగా ఎటువంటి వివాదాలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించాలని పట్టణ సీఐ వెంకటరావు తెలియజేశారు. బుధవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఈనెల జరిగే వినాయక చవితిని పురస్కరించుకొని మండపం వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అఫిడవిట్ పోలీస్ స్టేషన్లో ఇవ్వాలన్నారు.అనుమతులు లేకుండా మండపాలు ఏర్పాటు చేస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎస్ఐలు శివనాగరాజు, మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి సత్తెనపల్లి టౌన్

జరగనున్న వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని పట్టణ సీఐ నాగమల్లేశ్వరావు అన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన ఉత్సవ నిర్వాహకులకు పలు విషయాలను ఆయన వెల్లడించారు. చవితి సందర్భంగా ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రభుత్వం యాప్‌ను రూపొందించిందన్నారు. మండపాలు నిర్వహించే కమిటీ వారు ముందుగా పోలీస్ అనుమతిని పొందాలనీ, నిమజ్జనం ఏ రోజును చేస్తారు ఎంతమంది వూరేగింపులో పాల్గొంటారో తెలపాలన్నారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి జరుపుకోవాలని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు కోరారు. ఉత్సవ నిర్వాహకులకు తగు సూచనలు చేసారు. ఊరేగింపు సమయంలో మద్యం సేవించ వద్దనీ, శాంతి భద్రతలకు భంగం కలగకూడదని అన్నారు. మండపానికి వచ్చే భక్తులకు లైన్ కొరకు క్యూ బారికెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ కనెక్షన్లకు సంబందించిన అనుమతులు తీసుకొని షార్క్ సక్యూట్ లాంటివి జరగకుండా తగు జాగర్తలు పాటించాలన్నారు. సాంసతిక కార్యక్రమాల పేరిట అశ్లీల నత్యాలు ప్రదర్శన, అల్లర్లుకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఏరియా ప్రభుత్వాసుపత్రిలో తనిఖీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రోగులతో మాట్లాడుతున్న ప్రసూనాంబ

సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలను పల్నాడు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల పర్యవేక్షణ అధికారి ప్రసూనాంబ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ ఆపరేటర్లు సమయానికి రాకపోవటంతో ప్రసూనాంబ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయానికి రావాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ప్రతి డిపార్టుమెంటును ల్యాబ్‌ను తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చేవారు తప్పని సరిగా ఆధార్‌కార్డు తేల్చుకోవాలని సూచిం చారు. ఆమె మాట్లాడుతూ పల్నాడుజిల్లా నరసరావుపేట, సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలను విజిట్ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ లక్ష్మణరావు వైద్యులు పాల్గొన్నారు.

హెచ్ఐవిపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - మాచర్ల

హెచ్ఐవిపై అపోహలు వద్దని ఐసిటిసి కౌన్సిలర్ బి శ్రీనివాస్ , రీడ్స్ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ కోమలి అన్నారు. పట్టణంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ జూనియర్ కళాశాలలో బుధవారం హెచ్ఐవి పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు హెచ్ఐవి ఎలా సంక్రమిస్తుంది, సంక్రమించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పట్ల అవగాహన కల్పించారు. హెచ్ఐవి సంక్రమించిన వారి చేతులు కలపడం, కలిసి భోజనం చేయడం, దోమకాటు వల్ల వస్తుందనేవి అపోహలు మాత్రమేనన్నారు. ఇంజక్షన్లు సిరంజీలు, స్టైరైల్ కొత్తవి మాత్రమే వాడాలని సూచించారు. అవుట్ రీచ్ వర్కర్లు మౌలాబీ, రమాదేవి, ఆషా, మస్తానిబి కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమార్, అధ్యాపకులు ఆంజనేయులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బెల్లంకొండ

బెల్లంకొండ లోని కేజీబీవీ స్కూల్, పభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ అవగాహన కార్యక్రమాన్ని రీడ్స్, ఎన్‌జిఒ నిర్వహించింది. కార్యక్రమంలో హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ, నియంత్రణలో అపోహలు, దురభిప్రాయాలు" పై చర్చ జరిగింది. గర్భిణీ లు వైద్యుల సూచనల మేరకు హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఈఈడిఎస్ సంస్థ నుంచి ప్రోగ్రామ్ మేనేజర్ కోమలీ, అవుట్‌రీచ్ వర్కర్లు శేషయ్య, జ్యోతి, పిఈ బాజిబి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి

అంతర పటలతో అధిక ఆదాయం

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

ప్రతి రైతు అంతర పంటల విధానాన్ని అవలంబిస్తే అదనపు ఆదాయం లభిస్తుందని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమలకుమారి తెలియజేశారు. మిరపలో అంతర పంటలుగా ఉల్లి, బంతి, కొత్తిమీర, ముల్లంగి, సజ్జ వేసుకుంటే తెగుళ్ళు నివారించటంతో పాటు భూమి సారవంతం అవుతుందన్నారు. సత్తెనపల్లి అగ్రిల్యాబ్‌లో వ్యవసాయ సిబ్బందికి మూడు రోజులుగా జరుగుతున్న శిక్షణా తరగతులు బుధవారంతో ముగిసాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు ప్రాజెక్టు మేనేజర్ ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఈ సంవత్సరం సత్తెనపల్లి డివిజన్ పరిధిలో మొత్తం 21 క్లస్టర్లలో 2625 మంది రైతులు, 2625 ఎకరాల్లో రసాయనరహిత ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా శిక్షకులు సైదయ్య, నందకుమార్, హనుమయ్య, డివిజన్ మాస్టర్ ట్రైనర్ మధుబాబు, యూనిట్ ఇన్‌చార్జీలు బ్యూలా, అమూల్య, పూజ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

హైకోర్టును ఆశ్రయించిన ఎపి సిపిఎస్ ఇఎ

ప్రజాశక్తి - మాచర్ల

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు రాజ్యాంగబద్ధంగా న్యాయబద్ధంగా దక్కాల్సిన డిఏ బకాయిల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, లక్షలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల తరఫున ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీసిపిఎస్ ఈఏ) హైకోర్టులో ఈనెల 14న కేసు ఫైల్ చేసినట్లు ఏపీ సిపిఎస్ ఈఏ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ సాంబేలు శాంతిబాయి బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. సిపిఎస్ రద్దు కోసం రాష్ట్ర వ్యాప్తంగా పోరాడి, మరణించిన సిపిఎస్ ఉద్యోగుల కుటుంబాలకు ఫ్యామిలీ పెన్షన్, డెత్‌గ్రాట్యుటీ సాధించి పెట్టి సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీసిపిఎస్ఈఏ) చరిత్రలో నిలిచిందన్నారు.

అమరావతిపై తప్పుడు ప్రచారం దుర్మార్గం

ప్రజాశక్తి - మాచర్ల

ఇటీవల వర్షాలకు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నీట మునిగిందని వైయస్ జగన్మోహన్ రెడ్డి తన పార్టీ నాయకులు, కార్యకర్తలతో తప్పుడు ప్రచారం చేయించటం దుర్మార్గమని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొన్నటి దాకా మూడు పంటలు పండే బంగారు భూముల్లో రాజధాని నిర్మాణం చేస్తారా అని, ఇప్పుడేమో అమరావతి ప్రాంతమంతా నీట మునిగిందంటూ చేస్తున్న వైసీపీ నాయకుల ప్రచారం పట్ల తీవ్రంగా మండిపడ్డారు. మునిగి పోయే భూముల్లో మూడు పంటలు ఎలా పండుతాయో వారే చెప్పాలని, మునిగిపోయే రాజధాని పరిధిలో 30 గ్రామాలు వెయ్యేళ్ల నాటి నుండి వున్నాయనీ.. కనీస జ్ఞానం లేకుండా వైసిపి మూక మాట్లాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో ప్రసాద్, మస్తాన్, బ్రహ్మం, తిక్క కొండలు, ఆంజనేయులు, కృష్ణ, దుర్గారావు, రఫీ పాల్గొన్నారు.

దోమల నివారణపై అవగాహన కార్యక్రమాలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అన్ని పిహెచ్‌సిలలో దోమల పట్ల ప్రజలకు అవగాహన సదస్సులు, ర్యాలీలను బుధవారం నిర్వహించారు. ఈ సదస్సులో దోమల జీవిత చరిత్ర దోమలవల్ల సంక్ర మించే మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, బోధకాలు వ్యాప్తి. నివారణ చర్యలు గురించి వివరించారు. దోమల వృద్ధిని నివారణ దోమ కాటు నుండి ఎలా రక్షణ, పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేశారు. కార్యాక్రమంలో ఆఫీసర్ యూనిట్ ఆర్‌సిహెచ్. సూపర్వైజర్లు సుభాని శివయ్య, కోటేశ్వరరావు జిలాని, పీర్, ఆశ వర్కర్లు ఏఎన్ ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో కాస్తంత జాగ్రత్తగా ఉండాలి : డాక్టర్ అనూష

ప్రజాశక్తి - మంగళగిరి

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష అన్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధులు సోకకుండా పాటించాల్సిన నియమాలు గురించి ఆమె బుధవారం వివరించారు. వర్షాకాలంలో గాలిలో అధిక తేమ వలన హానికరమైన బ్యాక్టీరియా, వైరస్ వఅద్ధి చెందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అవి రోగ నిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం చూపడం వలన వివిధ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. సీజనల్గా మలేరియా, టైఫాయిడ్, డెంగీ, విషజ్వరాలు, చికెన్ గునియా, డయేరియా లతోపాటు దగ్గు, జలుబు, జ్వరం వంటి సాధారణ సమస్యలూ వస్తాయన్నారు. కాచి చల్లార్చిన నీరును తాగాలన్నారు. సీజనల్ వ్యాధుల లక్షణాలు కనబడితే సమీపంలోని యూపీహెచ్సీలలో ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - తెనాలి

పురపాలక సంఘం పరిధిలో 35వ వార్డు అక్కల వారి వీధిలో రూ.12 లక్షల అంచనా వ్యయం తో చేపట్టిన సిమెంటు రోడ్డు, సైడ్ డ్రెయిన్ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న అభివఅద్ధి పనులకు ప్రజలు సహకరించాలని, వార్డుల వారీగా ప్రాధాన్యతా క్రమంలో అభివఅద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గొడవర్తి సాయి హరేరామ్, డిఇ శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఇంజనీర్ ఆంజనేయ రాజు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రోనాల్డ్ రాస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న వైద్య సిబ్బంది

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

ఇంటి పరసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ స్నేహరాజ్ అన్నారు. బుధవారం దోమల దినోత్సవం నిర్వహించారు. స్నేహరాజ్ మాట్లాడుతూ దోమ కాటు వలన మలేరియా వ్యాధి ప్రబలుతుందని అన్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను నివారించేందుకు ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ అధికారి ఏ శ్రీమన్నారాయణ, రామరాజు, ఎన్ సాగర్, మలేరియా సబ్ యూనిట్ సిబ్బంది, మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు..

సెయింట్ ఆన్స్‌లో ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - గుంటూరు

పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కాలేజిలో రెడ్ రిబ్బన్ కమిటీ వారు అధ్యాపకు లకు, విద్యార్థిను లకు అగర్వాల్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ డాక్టర్ సిస్టర్ టి.సంధ్య అధ్యక్షత వహించారు. అధ్యాపకులు, విద్యార్థినులతోపాటు, స్థానిక ప్రజలకు కూడా వైద్య పరీక్షలు చేసి, కంటి సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని మందపాడు, సిరిపురం, పాలడుగు, పొట్లపాడు, వెలవర్తిపాడు గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారి పుల్లారెడ్డి తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

'రహదారులు - పిల్లల భద్రత' పై అవగాహన

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న హెచ్ఎం శ్రీనివాస్

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో పాఠశాల విద్యార్థులకు 'రహదారులు - పిల్లల భద్రత'పై బుధవారం అవగాహన కల్పించారు. రాజధాని అమరావతిలో రోడ్లపై వాహనాల రాకపోకలు క్రమేపీ పెరుగు తున్నాయి. వాహనాల రాకపోకలతో పాటు రాజధాని నిర్మాణ పనుల నిమిత్తం వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులతో రోడ్లపై రద్దీ రోజురోజుకు ఎక్కువవు తోంది. రోడ్లు దాటేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించకపోతే ప్రమాదాలు వాటిల్లే అవకాశం ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో రోడ్డు ప్రమాదాలు వాటిల్లకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. రహదారులపై నడిచేటప్పుడు, రోడ్డు దాటేటప్పుడు ఎలా వ్యవరించాలి.. అనే విషయాలు తెలిసుండాలి. పెద్దవారితో పాటు ప్రధానంగా పాఠశాల విద్యార్థులకు రోడ్డు నియమ నిబంధనలపై అవగాహన తప్పనిసరి... ఈ నేపథ్యంలో రాజధాని అమరావతిలో ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని బుధవారం స్థానిక కెవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 'రహదారులు - పిల్లల భద్రత'పై అవగాహన కల్పించారు. హెచ్ఎం గుత్తా శ్రీనివాస్, ప్రాజెక్టు మేనేజ్ మెంట్ కన్సల్టెన్సీలైన అర్వీ అసోసియేషియట్స్, మార్స్ ప్లానింగ్, ఇంజనీరింగ్ ప్రవేట్ లిమిటెడ్‌లకు చెందిన సోషల్ లేబర్, హెల్త్ సేఫ్టీ మేనేజర్‌లు, రాజధాని నిర్మాణ సంస్థలు ఆర్ వి ఆర్, బియస్ ఆర్‌లకు చెందిన కాంట్రాక్టర్లు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులకు సిఆర్‌డిఎ, ఎడిసియల్ ప్రాజెక్ట్ మేనేజమెంట్ కన్సల్టెన్సీల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.

గ్రెటనాల్టెస్ట్‌లో కుష్టు వ్యాధిగ్రస్తులకు సేవలు పున: ప్రారంభం

బ్రోచర్ విడుదల చేస్తున్న డైరెక్టర్ వంగర హేమ్‌చంద్

ప్రజాశక్తి - దుగ్గిరాల

గ్రెటనాల్టెస్ట్‌లో కుష్టు వ్యాధిగ్రస్తులకు సేవలు తిరిగి ప్రారంభిస్తున్నామని డైరెక్టర్ వంగర హేమ్‌చంద్ తెలిపారు. 1981లో స్థాపించబడిన ఈ సంస్థ గుంటూరు ఖమ్మం రంగారెడ్డి జిల్లాలోని 2,72,645 ఇన్ పేషెంట్లకు 5,75,183 అవుట్ పేషెంట్లకు సేవలు అందించిన అనంతరం నిధుల కొరత వలన దాదాపు రెండు సంవత్సరాల క్రితం సేవలు నిలిపివేసినది. తిరిగి బుధవారం నుండి సేవలు ప్రారంభిందని చెప్పారు. జర్మనీ లెప్రసీ రిలీఫ్ అసోసియేషన్, గిజ్ సంస్థల ఆర్థిక, సాంకేతిక సహకారంతో సేవలను ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ అసిష్ వా నేషనల్ మెడికల్ అడ్వైజర్ జర్మన్ లెప్రసీ రిలీఫ్ అసోసియేషన్ తెలిపిన వివరాల ప్రకారం అంగవైకల్యం నిర్మూలించడానికి అవగాహన సదస్సులు ప్రభుత్వ ప్రైవేటు రంగ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ వ్యాధి బారిన పడిన వారికి ప్రత్యేకంగా తయారు చేసిన చెప్పులు మెడికల్ కిడ్స్ అందజేస్తామన్నారు. పెన్నా రీజనల్ రీసెర్చ్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలేఖ మాట్లాడారు. ఈ సందర్భంగా బ్రోచర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా లెప్రసీ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసులు సమస్త చైర్మన్ జిఎస్ రామ్మోహన్రావు డాక్టర్ ఏవి ప్రసాద్ డాక్టర్ సి.ఇందిరా, వంగర ఉదయార్క, టెక్నీషియన్ శివ, రవి, లెప్రసీ పేషంట్స్ స్టేట్ ప్రెసిడెంట్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

తెనాలి, ఈమనిలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది, తుళ్లూరు మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు, మలేరియా సిబ్బంది

మలేరియా అంతం.. అందరి పంతం..

ప్రజాశక్తి - తెనాలి

మలేరియా అంతం.. అందరి పంతం అని మున్సిపల్ కమిషనర్ వి.లక్ష్మీపతిరావు అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా కొత్తపేట పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోని మలేరియా సబ్ యూనిట్ కార్యాలయం నుండి ర్యాలీని మున్సిపల్ కమిషనర్ వి.లక్ష్మీపతిరావు బుధవారం ప్రారంభించారు. ర్యాలీలో పాల్గొన్న డాక్టర్ పాల్ రాజ్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థినిలు, మలేరియా సిబ్బంది దోమల నిర్మూలన వ్యతిరేక నినందించారు. మానవహారం నిర్వహించి తను మలేరియా నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో యుపిహెచ్‌సి వైద్యులు డాక్టర్ వేముల ప్రియాంక, డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి, సహాయ మలేరియా అధికారులు చిరసాని ప్రభాకరరెడ్డి, ఎస్ ఉమాకాంత్, వి. పున్నారెడ్డి, సిబ్బంది ఎ బాలచంద్రమౌళి, జి.రవికుమార్, డి.శ్రీనివాసరావు, డి.శివ నాగమల్లేశ్వరరావు, బి.మల్లేశ్వరరావు, టి.శివరామప్రసాద్, సిహెచ్.ప్రసన్న పుష్ప లత, పి రవికుమార్, రమణ, శ్రీనివాసరావు ఎ వేణుగోపాలరావు, షేక్ నవీద్, షేక్ రషీద్, సయ్యద్ కరిముల్లా, సంకా శరత్ బాబు, షేక్ బాషీద్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, నగర దీపికలు పాల్గొన్నారు.

ఈమనిలో..

ప్రజాశక్తి - దుగ్గిరాల

దోమల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని ఈ మని పీహెచ్సీ వైద్యురాలు డాక్టర్ రహీం మున్నిసా అన్నారు. ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా గ్రామంలో నా కుటుంబం నా సమాజం ఆరోగ్య రక్షణ కోసం దోమల నివారణ అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి సిబ్బంది ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

తుళ్లూరులో..

ప్రజాశక్తి - తుళ్లూరు

తుళ్లూరు, మందడంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుల ఆధ్వర్యంలో దోమల నిర్మలనా ర్యాలీ జరిగింది. ర్యాలీలో కెవిఆర్ జెడ్పి హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం లైబ్రరీ సెంటర్‌లో మనవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు డి.శ్రీనివాస్, టి.శివపార్వతి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో ఎన్.అజయ్ కుమార్, తుళ్లూరు, మందడం జెడ్పి పాఠశాలల హెచ్ఎంలు జి.శ్రీనివాసరావు, టి.నగేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తాడేపల్లిలో..

ప్రజాశక్తి- తాడేపల్లి

మలేరియా వ్యాధి ఆడ అనాఫిలిస్ దోమలు కుట్టుట ద్వారా వస్తుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యు లు డాక్టర్ శాంతకుమారి, యూపీహెచ్‌ఎస్సి డ్రైవర్ కాలనీ ప్రధాన వైద్యులు డాక్టర్ అనూష చెప్పారు. మలేరియా దినోత్సవం సందర్భంగా డాక్టర్ శాంత కుమారి, డాక్టర్ అనూష మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దోమ కాటు కు గురి కాకుండా ఉండటంతో పాటు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. డ్రైవర్స్ కాలనీ డాక్టర్ మానస, డాక్టర్ నాగేంద్ర మాట్లాడారు. నులకపేట జిల్లా పరిషత్ స్కూల్లో విద్యార్థులతో అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ కాటాబత్తుల నిర్మల, హెచ్ఎం వనజ కుమారి, ఇందిర, టైటస్, తాడేపల్లి సబ్ యూనిట్ ఆఫీసర్ సుధీర్, శంకర్రావు, శ్రీనివాసరావు, ధరణి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

260వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు బుధవారం నాటికి 260వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ కార్యదర్శి కె.స్టీవెన్, షేక్ సుభాని ప్రారంభించారు. దీక్షలలో మహిళలు ఉప్పుకాసమ్మ, టి.దుర్గాభవాని, షేక్ ఇమాంబి, మల్లె శివకుమారి, ఏనుగుల రమాదేవిలు కూర్చున్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ మాట్లాడుతూ కార్మికులు అనరోగ్యంతో చనిపోతున్న పట్టించు కోరా అని పాలకులను నిలదీశారు. కొలనుకొండ లో నివసిస్తున్న బి.మేగ్గయ్య అనే గిరిజన కార్మికుడు రెండు రోజుల క్రితం ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆశీర్వాదం, వై.సాంబశివ రావు, సిహెచ్. పిచ్చయ్య, తుపాకుల నాగేశ్వరావు, ఖాసీం, ఎస్.దేవరాజు, ఎన్.దుర్గారావు, సూర్యప్రకాష్, రహీముల్లా పాల్గొన్నారు.

రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

ప్రజాశక్తి - మంగళగిరి

ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి షేక్ సలీం ఆధ్వర్యంలో మంగళగిరి బస్టాండ్ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు నివాళు లర్పించారు. మంగళగిరిలో పలుచోట్ల జయంతి వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర చేనేత సాధికార చైర్మన్ రామనాథం పూర్ణచంద్రరావు, గుంటూరు జిల్లా కాపు సాధికార చైర్మన్ రేమినిశెట్టి హనుమంతరావు, మంగళగిరి నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షేక్ మున్ని, తాడేపల్లి పట్టణం అధ్యక్షులు డి.శామ్యూల్, తాడేపల్లి రూరల్ అధ్యక్షులు పటాన్ సుభానిలు మంగళగిరి రూరల్ అధ్యక్షులు కుప్పాల కృష్ణయ్య చౌదరి, మంగళగిరి రూరల్ వైస్ ప్రెసిడెంట్ గండికోట వెంకయ్య మంగళగిరి రూరల్ ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణయ్య దుగ్గిరాల మండలం మాజీ అధ్యక్షురాలు నెమలకంటి ఆదిమ్మ, గుంటూరు జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి.జాన్‌బాబు పాల్గొన్నారు.

హర్షిత ఎంటర్‌ప్రైజెస్ అధినేత సురేష్‌కు పితృ వియోగం

అమ్మిశెట్టి వెంకటేశ్వరరావు (ఫైల్)

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి గ్రామానికి చెందిన హర్షిత ఎంటర్‌ప్రైజెస్ అధినేత అమ్మిశెట్టి సురేష్ తండ్రి అమ్మిశెట్టి వెంకటేశ్వరరావు (62) బుధవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. వెంకటేశ్వరరావు కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ ఇంటివద్దె ఉంటున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. వెంకటేశ్వరరావు మృతదేహాన్ని పలువురు రాజకీయ నాయకులు సందర్శించి, పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కుంచనపల్లి గ్రామ శాఖ కార్యదర్శులు అమ్మిశెట్టి రంగారావు, కాజా వెంకటేశ్వరరావు, జనసేన రాష్ట్ర నాయకులు అమ్మిశెట్టి వాసు, జనసేన నాయకులు మండలి రాజేష్, వైఎస్ఆర్సిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమర నాగయ్య, టిడిపి తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు అమరా సుబ్బారావు, టిడిపి గ్రామ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, జనసేన గ్రామ అధ్యక్షులు మేకల రాజా, వైఎస్ఆర్సిపి గ్రామ అధ్యక్షులు మిర్యాల రాంబాబు, వెంకటేశ్వరరావు కుమారుడు అమ్మిశెట్టి సురేష్, అమ్మిశెట్టి నరేష్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

క్రీడారంగాన్ని అగ్రస్థానంలో నిలబెడతాం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

క్రీడా రంగాన్ని అగ్రస్థానంలో నిల బెట్టడమే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. ఈనెల 29న విశాఖపట్టణం వేదికగా నేషనల్ స్పోర్ట్స్ డేను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని వివరించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జోనల్ స్థాయి క్రీడా పోటీలను శాప్ ఛైర్మన్ రవినాయుడు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాప్ డైరెక్టర్లు ఎ.రమణారావు, ఎస్. సంతోష్ కుమార్, యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పాల్ కుమార్, యూనివర్సిటీ సీఎస్ఆర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వెంకటరమణ మండూరుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభి ంచారు. నెల్లూరు, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణా, ప్రకాశం జిల్లాల నుంచి 2వేల మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారు. తొలుత ఇండోర్ స్టేడియంలోని బ్యాడ్మింటన్, బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్ కోర్టులను సందర్శించి క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. అనంతరం శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ అంతర్జాతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్‌ను స్మరించుకుంటూ ఆయన జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఈనెల 29న నిర్వహించే స్పోర్ట్స్ డే వేడుకలో సీఎం చంద్రబాబు చేతులు మీదుగా నగదు ప్రోత్సాహకాలు, పతకాలు అందజేస్తామన్నారు. క్రీడాకారుల జీవిత భద్రతకు రాత పరీక్ష లేకుండా 3శాతం రిజర్వేషన్‌తో స్పోర్ట్స్ కోటా కింద అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ ఉద్యోగవకాశాలు కల్పిస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. క్రీడాభివృద్ధికి విద్యాశాఖామంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి విశేషమైనదన్నారు. స్పోర్ట్స్ ఎక్విప్మెంట్ కొనుగోలు చేసేందుకు రాష్ట్రంలోని ప్రతీ పాఠశాలకు రూ.30వేలు నిధులను కేటాయించి క్రీడా సామగ్రిని అందజేస్తున్నారన్నారు. అనంతరం శాప్ డైరెక్టర్ రమణారావు మాటాడుతూ క్రీడాకారులకు అత్యుత్తమ క్రీడా సదుపాయాలను కల్పించడంతోపాటు క్రీడా ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చెల్లిస్తుందన్నారు. క్రీడాకారు లందరూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని అత్యుత్తమంగా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముందు క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీవోలు నరసింహారెడ్డి, అజీజ్, ఝాన్సీలక్ష్మి, బి. రాజరాజేశ్వరి, యతిరాజ్, పాల్ కుమార్, తదితరులు పాల్గన్నారు.

మాట్లాడుతున్న శాఫ్ ఛైర్మన్ అమిరిని రవినాయుడు

వీక్షిస్తున్న విద్యార్థులు

ఇన్నోవేషన్ హబ్‌ల ప్రారంభోత్సవాన్ని వీక్షించిన ఆర్‌విఆర్‌జెసి విద్యార్థులు

ప్రజాశక్తి - గుంటూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా బుధవారం రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్, ఆవిష్కరణల కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా వీక్షించారు. విద్యార్థులు ప్రపంచ దేశాలను ఆకర్షించేలా ఏపిని 'ఇన్నోవేషన్ హబ్'గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె. మద్దినేని అన్నారు.కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న ఛైర్మన్, డైరెక్టర్ తదితరులు

కళ్లంలో బీటెక్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - గుంటూరు

కళ్ళం హరనాథరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం తరగతులు బుధవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు కళాశాల ఛైర్మన్ కళ్ళం మోహన్‌రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ కళ్ళం గ్రూపుసంస్థలు స్థాపించిన కళ్ళం హరనాథరెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ప్రవేశం పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అత్యున్నత సాంకేతిక విద్య, ఉపాధి కల్పనే ధ్యేయంగా కళాశాల పనిచేస్తుందని చెప్పారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకరరెడ్డి మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరంలో 1200 మందికి పైగా ఇంజనీరింగ్ డిగ్రీలో ప్రవేశాలు జరిగాయన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి, వైస్‌ఛైర్మన్ పి.వెంకటేశ్వరరెడ్డి, బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ జి. శ్రీనివాసులు, కళాశాల ఉపాధి కల్పన అధికారి డాక్టర్ పి.ఎల్.మాధవరావు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పీజీ నాల్గవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో ఏప్రిల్లో జరిగిన ఇంటిగ్రేటెడ్ యంఎ పబ్లిక్ పాలసీ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సిఇ ఆలపాటి శివప్రసాద రావు బుధవారం విడుదల చేశారు. 43 మందికి 40మంది పాస్ అయ్యారని పేర్కొన్నారు. రీవాల్యుయేషన్కు ఈనెల 29లోగా ఒక్కో పేపర్‌కు రూ.1860, పర్సనల్ వెరిఫికేషన్కు రూ.2190లు చెల్లించి దర ఖాస్తులు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు.

మహిళా పాలిటెక్నిక్‌లో డి.ఫార్మసీ ప్రవేశాలకు గడువు పెంపు

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక గుజ్జనగుండ్లలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కాలేజిలో రెండేళ్ల కాలపరిమితితో డి.ఫార్మసీ కోర్సులో ప్రవేశానికి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 23వ తేదీ వరకూ పొడించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జాస్తి ఉషారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు సర్టిఫికెట్లు, పాస్‌పోర్ట్‌సైజు ఫోటో, దరఖాస్తు రుసుం రూ.400లతో కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

కిట్స్ అక్షరలో బీ.టెక్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - గుంటూరు

యనమదలలోని కిట్స్ అక్షర్ కాలేజిలో బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు బుధవారం తరగతులు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రటరీ కోయి శేఖర్ హాజరై ప్రారంభించారు. ఛైర్మన్ మాట్లాడుతూ కిట్స్ యాజన్యంపై నమ్మకంతో తమ కాలేజిలో విద్యార్థులను చేర్పించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఇంజినీరింగ్ సిలబస్‌తోపాటు ఇన్నోవేషన్, కమ్యూనికేషన్ స్కిల్స్, రీజనింగ్, అర్థమెటిక్, కోడింగ్, సాఫ్ట్‌స్కిల్స్ నెర్చుకోవాలని అన్నారు. కళాశాల సెక్రెటరీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, ఆరోగ్యం, క్రీడలకూ ప్రాధాన్యం ఇస్తూ బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామకోటయ్య మాట్లాడుతూ 2025-26 సంవత్సరం నుండి కళాశాలకు ఆటానమస్ గుర్తింపు లభించిందని, జెఎన్‌టియు కాకినాడ వారి అకడమిక్ క్యాలెండర్‌ను అనుసరించి తరగతులతోపాటు ఇండస్ట్రీ సందర్శన, ఇంటర్న్‌షిప్‌లకు ప్రాధాన్యత ఇస్తూ ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వివిధ విభాగ ఆధిపతులు డాక్టర్ జి.గురుకేశవదాసు, డాక్టర్ కె.కమృద్దీన్, డాక్టర్ ఆర్.బుల్లిబాబు, డాక్టర్ కె.ఆంజనేయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కార్యక్రమాలన్ని ప్రారంభిస్తున్న కళాశాల ఛైర్మన్, సెక్రెటరీ

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

గురుపూజోత్సవం నాడు అందించే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు అర్హులైన అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల ఉపాధ్యాయులూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కనీసం పదేళ్ల సర్వీసు ఉన్న వారు అర్హులని, నేరారోపణలు, అభియోగాలు ఉన్న వారు అనర్హులని తెలిపారు. సివిల్, క్రిమినల్ కేసులు లేవని తనిఖీ అధికారుల ధ్రువీకరణ పత్రాన్ని దరఖాస్తుకు జత చేయాలని సూచించారు. ఎంఇఒలు, ఉప విద్యాశాఖ అధికారులు, ఉప తనిఖీ అధికారి (ఉర్దూ రేంజ్) అధికారుల కార్యాలయంలో దరఖాస్తులు అందచేయాలన్నారు. సదరు దరఖాస్తులు/ప్రతిపాదనలు రెండు సెట్లు ఆగస్టు 26వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా అధికారుల ద్వారా డిఇఒ కార్యాలయానికి పంపించాలని కోరారు. నమూనా దరఖాస్తు deogunturblogspot.com వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపారు.

కొల్లిశారదా మార్కెట్‌పై వదంతులు అవాస్తవం

ప్రజాశక్తి - గుంటూరు

కొల్లి శారదా మునిసిపల్ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ తరలింపుపై వస్తున్న పుకార్లను నమ్మవద్దని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలో కొన్ని వ్యాపార సంఘాల వారు అసత్య వదంతులు సృష్టిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అవి పూర్తి అవాస్తవమని అన్నారు. కొల్లి శారదా మునిసిపల్ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌లోని 81 షాపులకు 25 ఏళ్ల లీజు గడువు ముగిసినందున నిబంధనల ప్రకారం ఈనెల 18 నుండి 20వ తేదీ వరకు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాల యంలో బహిరంగ వేలం నిర్వహించినట్లు చెప్పారు. దీని వలన రికార్డు స్థాయిలో జిఎంసికి ఆదాయం పెరిగేలా వ్యాపారస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. అలాగే జిఎంసి బస్టాండ్ వద్ద గల కొల్లి శారదా హోల్ సెల్ కూరగాయల మార్కెట్ తప్ప, నగరంలో ఏ ఇతర హోల్ సెల్ మార్కెట్‌కు

ఉద్యోగుల సమస్యలపై చొరవ చూపాలి

ప్రజాశక్తి - గుంటూరు

గత ప్రభుత్వం నుంచి ఈప్రభుత్వం వచ్చి 14 నెలలు గడిచినా ఇంతవరకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మికుల ఐక్యవేదిక జిల్లా ఛైర్మన్ చాంద్‌భాషా అన్నారు. బుధవారం స్థానిక సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వేల కోట్ల రూపాయల బకాయిలు నేటికీ చెల్లించలేదన్నారు. 2023 జులై 1న అందాల్సిన 12వ వేతన సవరణ సంఘం ఏర్పాటు చేయలేదని, రెండేళ్లుగా ఒక్క డిఎ కూడా చెల్లించలేదన్నారు. చివరికి ఉద్యోగులు ప్రతి నెలా రూ.225 నుండి రూ.300 చెల్లిస్తున్నా ఇహెచ్‌ఎస్ ద్వారా నగదు రహిత వైద్యం అందట్లేదన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపట్లేదని, గత ప్రభుత్వంలాగానే ఈ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సిపిఎస్‌పై ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. ఉద్యోగుల సమస్యలపై క్యాబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయాలన్నారు

మాట్లాడుతున్న చాంద్‌బాషా

అంధుల క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తిగుంటూరు

గుంటూరులోని పిచ్చుకలగుంట ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) గ్రౌండ్లలో అందుల క్రికెట్ పోటీలను బుధవారం హైకోర్టు న్యాయమూర్తి కృష్ణమోహన్ ప్రారంభించారు. క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ది బ్లైండ్ ఆంధ్రప్రదేశ్ (సిఎబిఎపి), విజువల్లి బ్లైండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (బిసిఇఎ), డిఫరెంట్లీ లేబుల్ క్రికెట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (డిసిసిఏపి) ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు మాజీ అంతర్జాతీయ క్రికెటర్, అర్జున్ అవార్డు గ్రహీత అజయ్‌రెడ్డి తెలిపారు. తిరుపతిలో జరిగిన జోనల్‌స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన 42 మంది క్రీడాకారులను 3 జట్లుగా విభజించి గుంటూరులో మూడ్రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారిని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ బ్లైండ్ క్రికెట్ టీమ్‌కి ఎంపిక చేయనున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా జస్టిస్ కృష్ణమోహన్ మాట్లాడుతూ అందులు క్రీడల ద్వారా తమ ప్రతిభను వెలుగులోకి తెస్తున్నారనీ, వైకల్యం ఉన్నా సరే దానిని అధిగమించి సమాజంలో వరూ వెనుకబడరని నిరూపించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రభుత్వంతో పాటు సమాజం ఇలాంటి ప్రతిభావంతులకి అన్ని విధాలుగా అండగా నిలవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్‌ల డైరెక్టర్ పి.ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలతో శారీరక, మానసిక వికాసం కలుగుతుందన్నారు. వికలాంగుల క్రీడల ద్వారా తమ ప్రతిభను నిరూపించుకోవడం గర్వించదగిన విషయమని చెప్పారు. అనంతరం ఈ టోర్నమెంట్‌కు సహాయ సహకారాలు అందించిన ఎల్‌విఆర్ క్లబ్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డికి, ఐటిసి వైస్ ప్రెసిడెంట్ వెంకటరామిరెడ్డికి హైకోర్టు సీనియర్ అడ్వ కేట్ శరత్, విసిఏ ప్రెసిడెంట్ రవీంద్రబాబు, బ్లైండ్ క్రికెట్ జిల్లా ఇన్‌చార్జి కె.శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు.

క్రికెట్ పోటీల ప్రారంభోత్సంలో పాల్గొన్న జస్టిస్ కృష్ణమోహన్, తదితరులు